The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూర్పు బజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందారూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn. THURSDAY 24-1-1935	ప్రతి పత్రికకు ప్రత్యేకము

సంపుటము ౯ } శ్రీ భావనామసం॥ పుష్య బ॥ ౫ గురువారము { సంచిక ౯౦

కొండా రెడ్డి, జబర్దస్తుసాహెబు సంభాషణ

(జంగా హనుమయ్య చౌదరిగారు)

రంగము – మార్గము

కొండారెడ్డి—[illegible]బుగారూ సలామండి.
జబర్దస్తుసాహెబు—సలాం నీకేనాంహైంటి
కొం—కొండారెడ్డి.
జబ—పూరానాం క్యాభోలా రే!
కొం—గోలకొండ రెడ్డి అనసేరేమండి!
జబ—నాదీపేరూ తెలియకుండా సలాం యెం దుకుచేసినావు రే?
కొం—సాయిబులెవ్వరు కన్పించినా సలాంచేయ కపోతే యేమి కొంప మునుగుతుందోఅని అం దరికీ సలాంచేస్తుంటాను అండి. అదేఅలవాటు.
జబ—నాదీనాం సర్కార్ సాహెబుగారు. ఇప్పు డిప్పుడు జబర్దస్త్ సాహెబని కూడా పిలుస్తు న్నారు
కొం—ఇది విచిత్రముగావున్నది, సర్కారంటే ఒకసాహెబు పేరా?
జబ—కాదురే. సర్కారనగా చాలామంది సాహెబు. పట్వారీసాహెబు. గిర్దావర్ సాహెబ్, తహసీ ల్దారుసాహెబ్, ముద్దాంసాహెబ్, అవ్వల్ సాహెబ్ [illegible] సాహెబ్ అదోమా తెమీం సాహెబ్, నాజంసాహెబ్. ఇట్లా చాలామంది సాహెబులున్నా శ్రీరాజాసాహెబుగారుకూడ కలిసి సర్కార్ అనేపేరుతో పిలువబడతారు
కొం—ఇంతమంది సాహెబులుండగా నీవొక్క డవే సర్కారుసాహెబు ఎట్లయినావు.
జబ—నేనీ సాహెబులందరివద్దను ఆముఖ్త్యారునా మా తీసుకొచ్చాను. ఇకనేనే సర్కారును. నా మాటే సర్కారుమాట నేనేమిచేసినా సర్కా రుచేసినట్లే యిక్కడినుంచి నేనేసర్కారు సర్కారేనేను నేనుగీచినగీత దాటినవాండ్లని యీబెత్తముతో తాటవొలుస్తా.
కొం—తాటతీయడమొక్కటేనా సర్కారువల్ల ప్రజల కష్టసుఖాలు కూడవిచారించిమేలుకలు గజేయగలరా.
జబ—అరేదివానా! చెప్పిందేమళ్ల అడుగుతావు ఇందుకనేనా గోలకొండారెడ్డి. అనిపిల్చేది. కొట్టడానికితిట్టడానికి. పెట్టటానికి నాదేపెద్దత నము.
కొం—నన్ను గోలకొండరెడ్డి అనేది అందుకుకా దండి. ముందుచెప్పవలసినదిమధ్య, మధ్యచెప్ప వలసిందిచివర, చివరచెప్పవలంది, మొదట నాకుచెప్పేఅభ్యాసము, నావ్రాతలు, నాయుప న్యాసాలుకూడా యిట్లాగే. నావ్రాతలు, నామాటలు, యెవరికీఅర్థంకాక, నాకుబిరు దుదచారు, సరేనామాటకేంగాని యీచెట్టు క్రింద కూర్చుందాంపదండి, మీరుసర్వాధికా రులు, మీతోకొంచెం మనవిజేసుకో వలసి వుంది,
జబ—అచ్చా పద

(ఇద్దరు చెట్టుక్రింద కూర్చున్నారు)

కొం—అయ్యా యీశాయిరీవాండ్ల తెంటాయిఒడ లేక చస్తున్నామండీ,
జబ—అరేమీరు రైతువాండ్లకేంభాయి శాయి రీవాండ్లతెంటాలేమి, నరుకులు, గింజలుపశువులు మా నైజాంనుంచి అంగ్రేజీలోకి తీసుకపోయే వాండ్లకు మా నైజాంరియాసత్ లోకితీసుక వచ్చేవాండ్లకు. ఆతెంటాలువున్నది. అవనిసా ధారణముగా వర్తకులుచేస్తుంటారు. అవర్తకు లే శాయిర తెంటాలన్నిపడతారు. మీరును ఖంగా వ్యవసాయంచేసుకొని మిగిలిన గింజలుమి గిలిన పశువులను వర్తకులకు అమ్ముకొనిసుఖం గాకూర్చుండవచ్చుగదా?
కొం—మారాజా ఇందులోమీరు చాల పొర పాటు బడుతున్నారు. వర్తకులకు శాయిరీనుం చికానీ నష్టముగానీ దమ్మిడీకష్టంగాని లేదు అంతా మారైతులమీదనే పడుతున్నది. మేము అమ్ముకునే గింజలను మాపశువులను మానర కులను వర్తకులు కొనేటప్పుడు శాయిరీ మిన హాయించుకొని కిరాయి మినహాయించుకొని లాభముచూచుకొని, తగ్గించితగ్గించి కొను క్కొని పోతున్నారు. మేము కొనుక్కొవ వలసిన సరకులమీదను పశువులమీదనూ గిం జలమీదను శాయిరీకల్పి కిరాయకల్పి లాభ మునుకల్పి పదిరూపాయలది యిరువై రూపా యలకుమామీద పడవేస్తున్నారు వర్తకులు. మేముఅమ్మబోతేఅడవికొనబోతే కొరవిఅవు తున్నది. ఇందువలన అంగ్రేజ వారికిఆవగింజంత నష్టములేదు. వర్తకులకు ఒక్కపైసా నష్టము లేదు శాయిరీవసూలుచేయుటకై నియమింప బడిన వేలకొలది వుద్యోగస్థులంతా జీతాలు దిని బత్తాలుదిని లంచాలుదిని, పంచాలుదిని హాయిగాబ్రతుకుతున్నారు. అన్నివిధాలమా కొంపే ఆరుతూవున్నది
జబ—అరే అంతా బాగానేవుంది. కాని లం బాల్ పంవాలే అని కూస్తివా నీవు నూల కూడ్తాం ఖబర్దార్
కొం—సర్కార్ మాటలవెంట జారివచ్చింది క్షమించండి. కాని యిది శాయిరీలోనేకాదు. నైజాం ప్రభుత్వము లోనేకాదు. అన్నిప్రభుత్వ ములందును అన్నిశాఖలందును అన్నియు ద్యోగములందునను చాటననో మాటుననో కొంచెమో గొప్పో అంతటనున్నదిలెండి. శా యిరీలోమాత్రము నాయందాజ ననుసరించి ఉద్యోగస్థులకు మూడుపాళ్లును సర్కారుకు ఒక్కపాలును వస్తున్నది. ఇందులోకూడ తెచ్చుకొనని వారుంటారేమో. వారికి పది వేల నమస్కారాలుచేసినా వారిబాకీ మాకు తీరనేతీరదు.

(సుబ్బిశెట్టి ప్రవేశము)

జబర్—శాయిరీతీసివేస్తే సర్కారు ఖజానాకులో టుగాదా? సర్కారుకువచ్చే ఆదాయముపోగొ ట్టుమంటావా? బేవకూఫ్ నోరుముయ్యి.
కొం—మాబీద రైతులమీద ప్రతియెకరమునకు శిస్తు వసూలుచేసుకొని యీశాయిరీ ఖండకూ డమామీదనే పడవేస్తామంటారా, ఇదిమీకు న్యాయమేనా? ఈవర్తకులు మామీద నాగు లుకట్టి పెచ్చులుకట్టి వడ్డీలుకట్టి ప్రతివరుసకు లాభాలుకట్టుకొనిమామీదనువేస్తున్నందిరిమీ రాశిస్తులుగట్టి [illegible] శాయిరీలుగట్టి వసూలు [illegible] నిరుంకే మేమా [illegible] స్తుంటిరి [illegible] నిమీదనే రెండు మూడువన్నులు వసూలుచే యుటన్యాయమేనా? ఒకవేళతోకది న్యాయ ముగా తోచినను యింతపన్ను భారముతో బీ ద రైతులము మేమెట్లుబ్రతుకవలెనో చెప్పండి!
జబర్—మీరుబీద రైతే మేము బ్రతికేస్తామా! ప్రభుత్వముయొక్క రక్షణపొందుతున్నందుకు బీదవాండ్లుకూడా నిర్ణీతమైనపన్నులు శాయిరీ లుచచ్చినట్లు యిస్తుండాలె.
కొండా—ప్రభుత్వమువారు ప్రజలందరిని రక్షిం చవలె అందరిమీదను యేదోవిధమగుపన్ను వేసి వసూలుచేసుకొని ప్రభుత్వమును నిర్వ హించవలె. వర్తకులు సాహుకార్లు చూడండి ముసుగులు పెట్టుకొని పోచలుపెట్టుకొనిజరీతల గుడ్డలు జుట్టుకొని మేడలువేసుకొని మిద్దెలుగ ట్టుకొని యెట్లావున్నారో చూడండి. ఒక్కొ క్కొని పెండ్లాంమెడలో మోయలేనంత బంగారమున్నది. మాపెండ్లాముమెడలో తెం పిపోయుటకు పూసలులేవు మాకుకట్టుకొనుట కుగుడ్డయు తినుటకన్నములేక మలమలమా డుచు గంజిత్రాగి చింకిపేలికలు కట్టుకొనిరా త్రింబగలు అష్టకష్టములు పడుచూ అన్న మో రామచంద్రా అంటున్నాము. అయిద యెకరములు దున్నుకొనుచున్న బీదరైతువద్ద అయిదురూపాయలు శిస్తుకుతక్కువ లేకుండావ సూలుచేస్తున్నారే రైళ్లమీదదిగుమతులు తీసుకొనుటకు భ్య క్తులుగట్టుకొని లక్షలకొలది వ్యాపారముచే యు నీవర్తకులమీద యీశాయిరీ మీదవ చ్చునాదాయమును భర్తీచేసుకొనిశాయిరీతీసి వేసిబీద రైతులను రక్షించకూడదా,
జబర్—వ్యాపారస్తులు మాపాలను దున్నుకొన చున్నారా? వారిమీద మేమెట్లు పన్నువేయ గలము?
కొం—పొలము మీరు పుట్టించినది అయినమెడ నీరుగాలి, అగ్ని, ఆకాశము మనుష్యులుఅన్నిమీ రుపుట్టించినవికావా? అన్నియు భగవంతుడు సృష్టించినవే ప్రభుత్వమువారు ప్రజలందరినీ బాధయులేకుండారక్షించుచున్నందుల కేకదా వారికి ప్రజలందరును పన్నీయవలసినది. కావు యెవరితాకతుకు దగినట్లుగా వారిపై పన్నులు వేసి ప్రజలనుకాపాడవలెను. మామీదవసూ లగుచున్న శాయిరీని తగ్గించివర్తకుల మీద వృత్తిపన్నుగానియిన్కంట్యాక్సుగాని వసూలు చేసిరైతులకు కలుగుచున్న యీభారము తొలగింపవలెను. లేకున్న మోయ జాలమని గిపోవుచున్నాము.
సుబ్బిశెట్టి—సర్కారును కూర్చుండబెట్టుకొని యీనీవు చెప్పుచున్న బోధ. చాలుబాగు ఇకముందునుండి నీ ప్రాతబాకీకిరూపాయవడ్డీ యేదుము నాగునుమార్చి రెండురూపాయ వడ్డీయును పందుమునాగును కట్టుకొంటా అట్లాగాని నీదుంపనరిగా తెగదు.
జబ—ఓరే కొండారెడ్డి నీవు దుర్మార్గునివలె బడుతున్నావు. నీకు భారమైన పన్నులమా శాయిరీనిగాని తీసివేయుమని తగ్గించు మాతో మొఱపెట్టుకొనవచ్చును గానినీ దనన్న శాయిరీపన్ను తీసివేసి వర్తకులమీద వేయుమనుచున్నావే నిన్నుకోసినను మున్నదా?

[illegible]

పౌరోహిత్య ఫోర్ట్రీలలో సగము మాఫీ చేయుడు

మదరాసు రాష్ట్రములో బ్రాహ్మణ పౌరోహిత్య స్థితిజూడుడు

ఆంధ్ర మహాసభను అల్లంకపరచిన బ్రాహ్మణ పౌరోహితులకు హెచ్చరిక

ప్రస్తుతము పూర్వకాలమునుండి పౌరోహిత్యవృత్తి చేసే వించు బ్రాహ్మణులు మిగుల వింధకు అప్పుడు తెయున్నారు. ప్రజ లకు వీరియందు గలుగవలసిన భక్తిగౌరవములకు మారుగా ద్వేషభావమే దినదినాభివృద్ధినొందుచున్నది. దానికి మూల కారణము పౌరోహితుల దుష్ప్రవర్తనయేయని నా అభిప్రాయము. ఇటీకాలపు పౌరోహితులయందు సదాచారములు నశించిన వని చెప్పవచ్చును. సంస్కృతభాషా పాండిత్యమా శూన్యము. వారుపఠించు మంత్రములకైన అర్థము వారికే తెలియదు. అట్టి వారు పామరులకు శాస్త్రీయార్థమును బోధింపవిషయమెక్కడిది? వీరి అసమర్థతవలన సమాజమునకు గలుగు నష్టమునకుయిదిరేమైనను కొదవలేదు. వివాహాది శుభకార్యములయందును శ్రాద్ధాదిఅపరకర్మలయందును ధనాశాపరులై తినుటకు తిండిలేక కట్టుటకు బట్టలేక యుండువారినైనను పీడించి డబ్బులు గుంజుచున్నారు. [illegible] శ్రాద్ధములు వర్ణనాతీతములు. కొందరు [illegible] చేయించి, స్వార్థము దలచి ప్రొక్కు బడులు చెల్లించువరకు బాధింతురు. ఇక చెప్పవలెను. ప్రియబంధువులను గోల్పోయి వారి పుత్రమిత్రాదులు దుఃఖించుచుండగా పౌరోహితులు నానాఅవస్థలుపాలుచేసి సాధ్యమైనంతవరకు ధనము లాగుటయే వారిముఖ్య కర్తవ్యమని తలంతురు. ఏదేశమునందైనా నముల[illegible] ఎప్పుడైనను [illegible] సంభవించున్నదని చెప్పుదురు. కాని, ప్రత్యక్షముగా భూదేవతలమనుకొను మన బ్రాహ్మణులకు మాత్రము అభివృద్ధిక్రమము గ్రహించినవారలెవరు? సోదరులారా, కాలము మారినది. ప్రజలలో నానాటికి విద్య, వికాసము హెచ్చుచున్నవి. నిజముగ భవిష్యత్తునందు [illegible] గౌరవము గడుపదలచుకొనినచో, ఇట్టిచర్యలను వీలగునంత త్వరలో మానివేయవలెను. కరిన[illegible] పరుల పీడ సహాయమునకు [illegible] ఆట్టిపరిస్థితులయందు వారిని బాధించి, [illegible] లాభము [illegible] త్వరలో నే ప్రజలయందు ప్రస్ఫుటము[illegible] లిగినకాలది, బ్రహ్మద్వేషము ప్రజ్వరిల్లక మానదు. ఇప్పు ఉంది దృష్టాంతము. మద్రాసు రాష్ట్రమునందు యేర్పడిన పరిస్థితులవలన యా రాష్ట్రమునందలి బ్రాహ్మణులు స్వగ్రామమును త్యజించవలసి వచ్చినది. ఇట్టి పౌరోహిత్యములన్నియు సమాజవిషయమునఁ పనికిరావు, దేశీయోద్యమనదగు ఆంధ్రోద్యమము వకుఁడా [illegible] ప్రారంభమైనను మొన్నమొన్ననే ఆంధ్రనాయకుల నిరంతరకృషివలన జరుపబడిన తృతీయాంధ్రమహాసభయందు యాజ్ఞికులమనుకొనువారి అపత్యప్రచారమువలన కలిగిన యుద్రేకములు సర్వజనవిదితములే. ఆ [illegible] కలిగించినందువలన మనకు కలిగిన లాభమేమి? కాలప్రవాహము నాపగలమా! ముమ్మాటికిని కాదు. ఇదివరకే పామరులయందు, కొంతప్రబోధము కలిగినది. నిజాంరాష్ట్రమునందు యే[illegible] అనాలోచితులై కొందరు నూతన యుద్యమములు బయలుదేరినవి. కొన్ని స్థలములయందు విశ్వబ్రాహ్మణులును, పద్మశాలీలును, జాయీబ్రాహ్మణులును, కమ్మబ్రాహ్మణులును, తమతమజాతివారిని పురోహితులుగా యేర్పాటుచేసుకొనినారు. నిజామురాష్ట్ర వైశ్యులుకూడ వారి మార్గమునను సరించగలరు. ఇక మిగిలినది, రెడ్డి, వెలమలును కాపులు! బ్రాహ్మణేతరులు, ముఖ్యముగా వీరే. రాష్ట్రమునందు అధికారులు, బలసంపన్నులుకూడ వీరే, ఆంధ్రోద్యమమునకు మూలపురుషులు కలిగించినచో పిరికి దృష్టి బ్రాహ్మణపురోహితులపై ప్రసరించక మానదు. అప్పుడు మనస్థితి యేమగునో ఆలోచించు కొనవలయును. హిందూసమాజమునందుగల, అస్పృశ్యభావములచే పామరులను దినదినము క్రైస్తవాది యితరమతములయందు అభిమానము హెచ్చుచున్నది. [illegible] నావారి యెందరో క్రైస్తవమతములవలంబించినారు. ఇక వారలకు [illegible] పరిస్థితి [illegible] స్మరింతురన్నా! ఆలోచించుడు! హిందూసమాజాభివృద్ధికి, దేశీయోద్యమములకొరకు కాకపోయినను, మన భావిక్షేమముకొరకైనను మేలుకొనవలయును, కొన్ని సోదరపౌరోహితులారా, మనవిశిష్టతను కించి. లౌకికాదికర్మలయందు రాబట్టుచున్న బాపతు వారిధనమును కొంత సగము భాగమైనను తగ్గించవలయును. ప్రజలబలవంతపరచి వేలకువేలు రాబట్టకపోయినను [illegible] ఆపదల [illegible] కానరు [illegible] బ్రోద్యమము [illegible] చేయవలెను. కాని [illegible] సాధ్యమైనంతవరకు మనమ్ము ప్రోత్సహింపబడి, మన శాసనకాలమును మనమే సాగించుకొనుటను విషయమును మరచిపోకూడదు నాతో యేకీభవించని సోదరులు తమ విరుద్ధాభిప్రాయములను పత్రికాముఖమున వెలువరించినచో ప్రత్యుత్తరమొసగుటకు సంసిద్ధుడను.

ఇట్లు

౧౫–౭–౪౪ ఫ. } సన్నిధానం లక్ష్మీనర్సయ్యశర్మ (యాచకుడను)

కృతజ్ఞత

శ్రీ కొట్టూరి రాజన్న గారు (మునిసిపాలిటీ వ్యాపారులు) ప్రతాపరుద్ర గ్రంథాలయము నిజామాబాదు గోలకొండపత్రిక కై సంవత్సర పుచందాదయచేసి, వారికి గ్రంథాలయోద్యమము నందుగల ఉత్సాహమును ప్రకటించిరి. నిజామాబాదుపట్టణవ్యాపారులు వారి మార్గము అనుసరింప ప్రార్థించుచున్నాము.

ఇట్లు

నిజామాబాదు } ప్రతాపరుద్ర గ్రంథాలయ
౧౬–౭–౪౪. } సహాయ కార్యదర్శి
ఎన్. గంగారెడ్డి.

మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవము

ఒక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

ఇంతవరకును పాఠశాలయందు వార్షికోత్సవములు జరుపుట ఉన్నతపాఠశాలయందే ఆచారమై యుండెను. కాని ఈ సంవత్సరము మహబూబాబాదు మాధ్యమిక పాఠశాలయందును గూడ జయప్రదముగ జరపబడుట శుభసూచకము.

ఇప్పటివారి వార్షికోత్సవము వలయుఖ [illegible] సంతయు శ్రీయుత డి. ఆర్. [illegible] గారు (ప్రధానోపాధ్యాయులు) గ్రామములనుండి [illegible] నుండియు, శ్రీవరశ్రీవసం [illegible] గ్రామస్థుల కార్యమును, సగవీంహారవు గారి విశేషపరిశ్రమలవలన నే ఉత్సవము చక్కగా సాగినది. ఉత్సవమునందు ఏర్పాట్లు చాల శ్రద్ధతో గావింపబడెను. పురోహితులను ఉపాధ్యాయులను దగ్గరలనుండి యాహ్వానింపబడి, దినమంతయును బాలుర వివిధ ప్రదర్శనములకు ప్రేక్షకులైరి.

ఈసందర్భమున నే పాఠశాలయందు వ్యాయామ [illegible] ప్రారంభోత్సవము గూడ జరుపబడెను. సాయంసమయమున బాలురకు బహుమానములు పంచినతరువాత ముఖ్యాతిథులకు విందుతోను, బాలుర ప్రదర్శనము చేరను నాటి యుత్సవము సమాప్తినొందెను.

ఈదినమునకై అధ్యక్షులుగా యెన్నుకొనబడిన జనాబు అహమ్మదుమొహిసేనుఖాన్ (సదర్ మొహతమిమ్. వరంగల్) గారు జ్వరపీడితులై అధ్యక్షులుగా స్వీకరింపలేకపోవుట మిగుల శోచనీయమును, ప్రేక్షకవర్గమునకు నిరుత్సాహకారణమునయ్యెను.

పై పాఠశాలవిద్యార్థులయొక్క ఉత్సాహమును ప్రజలు ప్రశంసించినవారై ఇతర మాధ్యమిక పాఠశాలలందును ఈ యుత్సవమును నిర్వహింపబూనుటకై కోరుచున్నాను.

ఒక ప్రేక్షకుడు

శ్రీ వైరాగ్య చెన్న బసవస్వాముల వారి నిర్యాణము

(విలేఖరి)

కంభంపాడు ౧౫–౧–౩౫:—

శివానుభవచరమూర్తి వైరాగ్య చెన్నబసవ స్వాములవారు గతదినమున ఉదయం సుమారు ౬–౩౦ నిమిషములకు నిర్యాణమొందిరి. వెంట సేవాభక్తులకు తంతివార్త లంపబడెను. ఈ వార్త విన్నంతనే పురజనులందరును జాతిమతవిచక్షణలేక మాత్రము చాటించగా అనేకులు గోపాలులుగా వారివద్ద గుంపులుగుంపులుగా చేరిరి. చుట్టుపట్ల గ్రామములనుండి యు షాద్‌నగర్ సర్దార్‌నగర్ నుండియు వందలకొలది జనులు వచ్చియుండిరి. హైదరాబాదునుండి డాక్టర్ రుద్రప్పగారు, శ్రీ శ్రీనివాసరావు (హైకోర్టువకీలు) గారలును ఇంకనెందరో దర్శనమునకు వచ్చియుండిరి, ఉదయమునుండి రాత్రివరకు గంటలకొలదిగ భజనచేయుచున్నారు. బోధలు చేయుచుండిరి. రాత్రి సుమారు పదిగంటలకు వారివారి మతధర్మానుసారముగ సమాధి చేయబడిరి.

నిర్యాణసమయమునకు వారివయస్సు సుమారు ౧౧౦ సంవత్సరములుండవచ్చును. వీరు శుశ్రూషాచారములందు నిష్ణాతులు, యోగులు [illegible] కలిగియుండిన శాంతస్వభావులు, అన్నియెడల ప్రేమభావమును మూర్తీభవించియుండెను. వీరు సంపూర్ణ శైవమతానుయాయులైనను అన్యమతద్వేషమెరుగని, నిష్కళంక సంపూర్ణ సదాచారసంపన్నులై సర్వజనాదరణీయులైరి. [illegible] ఆద్యంతము అన్నిమతములను సమదృష్టితో చూచిన మహనీయుడు. [illegible] గురువులయందు అత్యంత భక్తి శ్రద్ధలు గలవారు. కాని [illegible] నిర్యాణంబరవ్యక్తి. అట్టి మహాత్ముని [illegible] సకలజనులకు నిర్యాణ మొందినందుకు గౌరవపూర్వకముగా శ్రద్ధాంజలి సమర్పించుచున్నారు. వీరి వంటి నిర్యాణమొందుట మా దురదృష్టము గాక మరేమి!

బాలికాహత్య

(విలేఖరి)

కంభంపాడు ౧౫–౧–౩౫:—

సుమారు రెండు నెలల క్రింద శ్రీ వల్లభశంకర్ శాస్త్రులు గారు పేరుగల బ్రాహ్మణుని (ఫారెస్టు మనుష్యుల) లోనున్నప్పుడు ఆయన పది సంవత్సరముల కుమార్తె వారి కుమారుని తోడ మాయమై యుండెను. పోలీసులు బంధువులును పోలీసువారును ఎంత వెదకినను కాన్పించలేదు. కాని నిన్నదినముల క్రింద హత్యచేయబడిన బాలిక శవము పాడుబడియుండిన మతమునుబడిపటనున్న బావిలో గనుగొనబడెను. నవాబ్ సాహెబ్ సబ్‌ఇన్స్‌పెక్టరు గారును జనాబ్ సర్కిల్ ఇన్స్‌పెక్టరు గారును అలీజనాబ్ మహమ్మద్ సాహెబు గారును పరిశోధన సలుపుచున్నారు

గ్రామమును అగ్ని ప్రమాదము నుండి రక్షించుట

హరిజనుల సహాయ సాహసములు

౨౩–౮–౪౪ ఫసలీ తారీఖు న కాశన్న యనువాని ఇంటివెనుక దొడ్డిలో వాము వేయబడిన ౨౦౦ వద్ద గడ్డి ఆకస్మాత్తుగా దైవానుగ్రహముతప్పు ఒకేసారి అగ్నిప్రవేశమై చుట్టుపక్కలగల అందాజా ౩౦ పుట్ల గడ్డివాములు నష్టపడినవి అంతలో గ్రామములోగల రైతులెల్లరును వచ్చిరి నిలబడి చూచుచుండిరి. గడ్డివాములు దగ్గరలో పక్కలనున్న ఇండ్లకు ప్రమాదముగా నున్నది అంతట హరిజనులు అనగా మాలమాదిగలు యందాజా ౨౦౦ మంది. తమ యిండ్లలోగల బిందెలు కుండలు తీసుకవచ్చి సమీపమునగల తటాకమునందు నీటిని గొనివచ్చి, కొక గంటలో, అంటను చల్లార్చి జనులను రక్షించిరి. వీరి సహాయ సాహసములు ఎంతయు కొనియాడదగినవి.

ఇట్లు కె. రామశాస్త్రి,
అగ్రహారం తల్లాడ

సనాతన సభలు

(ఒక విలేఖరి)

భూగిరి పురరాజగోపాలస్వామి దేవాలయములో ఖమ్మము మెట్టు సనాతనసభికులువిచ్చేసి అత్యద్భుతముగా స్మృతులు శాస్త్రములు, పురాణములు ౨ దినములు సభలు జరిపిరి.

శిర్దేపల్లి గ్రామరైతుల సహకార విధానము

ఋణభారము తప్పించుకొనుటకు అవలంబించిన ఉపాయము

—•(౦)•—

వర్తకుల బెదరింపులు

మాకీ క్రిందిలేఖ పంపబడినది —

మ॥ రా॥ రా॥ శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారి సముఖమునకు —

కొలనుపాక పర్గి చందూరు సమీపమునగల శిర్దేపల్లి గ్రామరైతులచే సువిజ్ఞాపన చేయునది క్రింద నుదహరింపబడిన మా కష్టనివారణ మార్గము మీ పత్రికయందు ప్రకటించి మాకు చేయూత నొసంగెదరుగాక!

మేము శిర్దేపల్లి తాలూకా పర్గి ఆత్రాఫ్ బల్దా జిల్లాలో చేరిన రైతులము. రమారమి పది సంవత్సరముల క్రితము మాయూరు నుండు ఘనమయిన వర్షాభావము గాను జీవించుచున్న కాలమున. ప్రకృతి పరిస్థితుల ననుసరించి పంటలు ఫలించక మా గ్రామవర్తకుల ఋణములపాలు కావలసివచ్చినది. ప్రతివారము కక్కిలిబడి ఋణగ్రస్తుల మైతిమి. రెండు మూడు సంవత్సరములనుండి పెద్దరోగముచే వ్యవసాయపశువులు చాల నష్టపడినందున. మరింత కష్టముల పాలైతిమి. నిత్యము దిమ్మలుగ రూపాయలు, పెంచి పెద్ద అప్పుల పాలగుచుంటిమి. భూవసతులు గూడా లేకుండ పోయినందున వ్యవసాయము చేయుటకు మాకు మిగిలిన భూమి తీరుకొనుటయే గాక పశువుల మేత, దినభోజనమునకు గూడా వర్తకుల మీదనే ఆధారపడవలసివచ్చెను ఇంత కష్టించినను, కడుపునిండ అన్నము, కంటి నిండ నిద్ర కరువయ్యె. ఏది పోవక ఆలోచించుటచే కొందరి సలహా తీసుకొని ఆంజుమన్ ఇత్తెహాదుమా శాఖ స్థాపించుటకు సంకల్పము చేసుకొని తెలిపినవారి కిదివరకే తోడ్పడ ప్రార్థించితిమి. అందుకు యీ క్రింది విధముగా నావశ్యకముండి రైతులము స్థాపించుటకు నిశ్చయించితిమి

౧ ప్రతిరైతు , నెలకు వక్క రూపాయి చొప్పున పెద్దరైతువద్ద జమచేయవలయును,

౨ ప్రతినెలకు నారూపాయలు జమ అప్పుడు చేయవలె నంతవరకే నైజము యున్న రూపాయిలు మిత్తికి ఇవ్వవలెను

౩ ఇందు ప్రవేశించువారు కొద్దిగొప్ప వ్యవసాయము చేయువారే కావలయును మరియు యీ గ్రామము వారలే అయియుండవలెను. ఎంతకనగా, వ్యవసాయవృద్ధికై అప్పు రూపాయలు ౧౪ చొప్పున మిత్తికి సాహుకారుకన్న చాలతక్కువ యొసగబడును వ్యవసాయకులకు నష్టము రాకుండ యితరుల కొసంగబడును కాన ఆయేర్పాటు చేసికొంటిమి

౪ ప్రతినెలకు రూపాయి చొప్పున మూడుసంవత్సరముల వరకు లేక నెలల వరకు యివ్వవలెను ఏ నెలకైనా ఆయితే రైతు జమ రూపాయి జమచేయకుండో ఆరైతుకు తిరిగి సొమ్ము యొసంగబడదు ఇదివరకు అతడు యిచ్చిన డబ్బు మిగిలినరైతులకు పంచుకొందురే కాని యితరులకు లేదు.

ఇందుప్రవేశించు రైతు సర్కారుకు రావలసిన కాని వ్యవసాయమునకుమే కాని సాహుకారుల వద్దకు పోయి ధాన్యము కుండలు పెట్టుటకు రూపాయలు తెచ్చుకొనకూడదు

౬ ఏ రైతు అయితే యిదివరకు సాహుకారులకు బాకీయుండునో అట్టివారి పెద్ద అప్పుల వద్ద తనిఖీ చేసికొని వారి తీర్మానము ప్రకారము అదే అప్పు పెంపులేక నిజామ్ అంజుమన్ నుండి యివ్వబడును

౭ అప్పుకావలసివచ్చినప్పుడు కొందరి పెద్దరైతుల సలహాతో యీయవలయును

౮ అప్పు యేపనికై యొసంగబడునో ఆపనికి వినియోగించెనా లేదా అని యితరులకుపెట్టి పెద్దరైతులు చూచెదరు

౯ సామ్యమైన రీతిగ యిట్టి గ్రామ అంజుమన్ నుండి యిదివరకు తాకట్టుపెట్టిన సామానులు వర్తకులనుండి విడిపించుకొని వ్యవసాయాభివృద్ధి చేసుకొనవలయును

అంజుమన్ కు సాయము మా రైతులవద్దనే మూలధనమిచ్చి తీసుకొని దాని మంచిగ చేయుచున్న యీపని సాహుకారులకు బాధగనుండి తోచక నున్నను అది సాగుచున్న సంకల్పమును నెరవేర్చుకొని ప్రయత్నించుచుండగా సాహుకారులు నానావిధముల పగబూనియున్నారు. ఒకనాడు బాకీలో సంగతి విని కొందరు వారివద్దకు వచ్చి పైసలు రాకుండ చేసుకొనిరట వర్తకులు సంఘము నెవరో వారి యొద్దనుండి యిప్పుడే మా కొందరు సాహుకారులు తమ బాకీలకై మాపంట దగిలించుచున్నారు ఇదేకాక దొంగ అరబ్బులగారితో లేక యొకరితో నగరము అప్రాంతములనుండి తీసుకొనివచ్చి బలవంతముగా బాకీలు వసూలుచేయగలమని చెప్పి భయపెట్టుచున్నారు. ఇట్టి సదుద్దేశ్యము సర్కారువారికి విరుద్ధమని కొందరు బెదరించుచున్నారు, కొందరు రైతుల వశపరచుకొని భంగమొనరింప దలంచుచున్నారు. ఏమిచేయుదుమని వారడుగుటచే రైతులు యేపోలీసువారు బాధించెదరోయని వారికి అంజుమన్ యితె హాదివద్ద బల్దాలో దరఖాస్తు సహాయపడవలసినదిగా పెట్టి చేసినాము ఇట్టియుద్దేశ్యము చాల బాగున్నదని చెప్పి నల్లగొండకు జప్తరీ చేయుటకు తమ దయాదృష్టి యుంచుటకు ఇన్స్పెక్టరు అంజుమన్ గారికి తెలిపిరి కావున యింతవరకు రానుండుట కడుచిత్రము. ఈపని కష్టక ప్రయోజకరమే అయిన, జన్మస్థానమువద్దనే యేపెద్ద గ్రామములలో కూలిపనికి వెళ్లవలసివచ్చును కావున దయగలవారలై మాకు యీ విషయమై పత్రికలో మాలయందు సలహా యిచ్చిన బాగుండగలదు,

యీ అంజుమన్ వలన చెప్పుకోదగిన దుర్దేశ్యము గాను గ్రామాధికారులు యిందుకు విరోధముకలిగించెదరో ప్పరమ్మనిన ఈపని సంకల్పించినందుకు సర్కారు దీనికి తమ్ము అయినను ఇతరపన్నులకై మమ్ము బాధింపలేరు శక్తి కొలది తోడ్పడ సమ్మతించిరి. ఇతరపన్నుల విషయమై కాని యెందుచేతనైనా అత్తాఫ్ గ్రామాధికారులు లేకాని యిందుకు విరుద్ధముగా సలహా యొసంగుచుండిరి వారివారికి గ్రామములో రైతులనుండి అధికము యితరపన్నులకైనను కలుగునుగాదో? మా రైతులము బాధపడిన మాకేమి లో పని చేయువారము గాము. గ్రామాధికారులకై యీపని చేయవలెనన్న యొక లెక్క గాను ఇదివరకెట్లు చెప్పిన నట్లు వినలేదా? యీమధ్యన వర్తకులనుండి అంచుముగొని మమ్ము శ్రమపెట్టించుటచే, యితరపన్నులు యివ్వజాలక కడుపునిండ యున్నము లేని మేము ప్రార్థించితిమి గ్రామాధికారులకు సర్కారువారు దయాదృష్టిగల్గించుగాక! మాపై సర్కారువారు దయనుంచుదురుగాక! రైతుల కష్టనిష్ఠురముల బాధియేకదా, శ్రీనిజాం ప్రభువుగారు సర్కారురంకొంత మాఫీయొసగుచున్నారు వారి దీనరైతు పోషణా మోదమునకెంతయో కృతజ్ఞులము

భవనామ సం॥ర పుష్య శు॥ ౫లు } ఇట్లు వ్యవసాయ రైతులు మొ॥ శిర్దపల్లి గ్రామము

క్రింద ౧౫ మంది సంతకములు అంగుష్ఠముద్రలు కలవు

శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషా నిలయము

కొకునూరు పాల్వంచ సంస్థానము

ఇంతవరకు మద్గ్రంథాలయాభివృద్ధికరణమునకై గత సంచికలో ప్రకటించబడిన ప్రకారము ఉచితముగా నొసంగబడిన గ్రంథముల సంఖ్య ౧౪౯౪

౧ శ్రీయుత దేవులపల్లి వీరరాఘవశర్మగారు కొత్తపల్లి	౪
౨ శ్రీమతి సౌశాక చక్కెరమ్మగారు విశాఖపట్టం	౧
౩ శ్రీయుత వక్కలంక వ్యంకటశాస్త్రిగారు గుత్తి	౩
౪ శ్రీ సరస్వతీ గ్రంథమాల కార్యదర్శి	౪
౫ శ్రీ రాయసం వెంకటశివుడు పంతులు ఎం ఏ యల్ టి గారు గుంటూరు	౧
౬ శ్రీఆంజుమన్ తరక్కీ ఇస్లాం సికింద్రాబాదు	౯
౭ ,, వి శ్రీనివాస పాలకప్పన్యాశాస్త్రి గారు నల్లగొండ	౩
౮ ,, మార్కండేయభవనము నర్సారావుపేట	౧
౯ ,, వి రామసుబ్బారాయుడుగారు బి ఏ కొత్తపురం	౧

మొత్తము — ౧౫౦౧

[illegible]

...భాషా నిలయముల కిచ్చిన గ్రంథముల సంగతులు అభినవసరస్వతి పత్రికాసంపాదకులగు బ్రహ్మశ్రీ వానమామలై రామలక్ష్మణశాస్త్రిగారు తమ పత్రికా కార్యాలయమునుండి ప్రకటింపబడిన గ్రంథములన్నిటిని అత్యధికమయిన హైదరాబాదులోని ప్రతులన్న కొన్ని గ్రంథములనుగూడ పంపుటకును ఆంధ్రవిశ్వవిద్యాలయ తెలుగు భాషాధ్యక్షులు శ్రీయుత పింగళి లక్ష్మీకాంతకవి యం.ఏ గారు విమర్శనార్థమై తమకు లభించిన గ్రంథములన్నిటి నియ్యుటకును వాగ్దానములు చేసియున్నారు ఇట్టుల గ్రంథసహాయ మొనరించి మా భాషాప్రయత్నములకు తోడ్పడిన పైపత్రికాధిపతులచే గ్రంథాలయ సర్వస్వము, సుషమ్న, అభినవసరస్వతి ఉచితముగా నొసగబడుచున్నందున వీరలయెడ బహుమానమునకు సర్వదా కృతజ్ఞులము. విజాం రాష్ట్రమునందుగల ఆంధ్రమహాజనులు ఉదారముగ తోడ్పడ ప్రార్థితులు.

కో. వెం. రా. ల. నా. శర్మ
సంస్థాపకుడు,

ఒక శిశుహత్య

(ఒక విలేఖరి)

నల్లగొండపల్లి తాలూకా నాల్గుమైళ్ళదూరమున చేరవున్న మాధవపురమనే గ్రామములో ఒక పాలమూటు స్త్రీని ౧౬ సార్లు చెప్పి వివాహమాడిన ౫ మాసములకు శిశువుకలిగి నలుగుడు చంపినట్లు తెలియుచున్నది. పోలీసువారు వెళ్ళినారు.

శ్రీ బాలభారతి ఆంధ్రభాషా నిలయము

సంక్రాంతి బహుమానములు

శంషాబాదు, ౧౫-౧-౩౫

మకరసంక్రాంతిదినమున గ్రామస్థులు పై భాషానిలయమునకీ క్రిందవివరింపబడినవారి బహుమతులనొసంగెదమని వాగ్దానమొనర్చిరి.

శ్రీ అర్థం యీశ్వరయ్యగుప్త గారు భారత కైశ్య (వారపత్రిక)
శ్రీ శాయంసిద్ధన్న గారు శైవమతపత్రిక
శ్రీ సి హెచ్ హనుమంతరావుగారు (పి డబ్ల్యు డి) భారతి (మాసపత్రిక)
శ్రీ కల్వారామన్న నర్సయ్య గుప్త గార్లు వాసవి (మాసపత్రిక)
శ్రీమల్లారెడ్డి రామకృష్ణారెడ్డిగారు పుస్తకము లకొరకు రూ ౧౦
శ్రీకిషన్ ప్రసాదుగారు ,, ౪
శ్రీ యస్ వీరాస్వామిగారు (పోస్టుమాస్టర్) ౬
శ్రీబచ్చు రాజన్న గుప్త గారు ౫
శ్రీగోలి శంకరయ్యగుప్త గారు ౧
శ్రీమాశెట్టి నాగయ్యగుప్త గారు ౧
శ్రీజలా వెంటయ్యగారు ౧
శ్రీ శివాహాశాయన్న గుప్త గారు ౨
శ్రీహొన్నటూరి మల్లయ్య కొత్త యీశ్వరయ్య గుప్త గార్లు ౨

భాషానిలయముపై వీరుచూపిన యౌదార్యమునకు మే మెంతయు నభినందించుచున్నాము

ఇట్లు
కార్యనిర్వాహక సంఘము



మా విమానటప్పా

బహిరంగలేఖ

మహారాజ రాజ శ్రీ.................. గారి సన్నిధికి

అయ్యా,

౧౧ బహిమన్ ౧౩౩౮ ఫసిలీనాడు ఖమ్మంమెట్టునందు జరిగిన తృతీయాంధ్ర మహాసభలో ఈ క్రిందితీర్మానము చేయబడినది.

„తెలంగాణా జిల్లాలను పీడించుచున్న మద్యపానాభ్యాసమును ఈమహాసభవారు గర్హించుచు ఈదురభ్యాసమును నిర్మూలము చేయుటకు దేశీయులను ముఖ్యముగా విద్యాధికవర్గమును వేడుచున్నారు.”

బాల్యవివాహములనిషేధము, స్త్రీపునర్వివాహము, అస్పృశ్యతానివారణ, దేవాలయములలో జంతుహింసమున్నగు సనాతనాచారముల నిషేధించు యెట్టితీర్మానములను జేయుని ఈమహాసభలో మాకుంపెలికిసంబంధించిన ఈతీర్మానము ఏల చేయవలసివచ్చినదో మరూహ్యము. పైగా తీర్మానములపంద ర్భములో ఎంత అవకాశమియ్యబడినదో ప్రతికూలురకు అంత అవకాశమివ్వబడలేదు. ఇది ఒకసంఘమునకును ఒక వ్యక్తికిని సంబంధించినదికాదు. ఆధునికమైనదియుకాదు. పు రోహిత్యాల కాలమునాటినుండి వచ్చుచున్నది. నాటికాలము నబలకాములున్నారు మండలికి అధ్యక్షులుగాయుండిరి. అశ్వపు చక్రవర్తి కాలములో వ్యాపారముచేసినదియు యిదుటచేసనాతనాచారమును ప్రబలనిదర్శనము. మామండలి లో దాదాపు తెలంగాణాఅన్ని జిల్లాలయందునుగల శ్రీమాకలలో కొందరును, కల్యాణి దేవరకొండ తాలూకాలయందలి బ్రహ్మశ్రీలలో కొందరును, ఇతరపుజిల్లాలోని శ్రీమంతులనేకసంపన్నులలో కొందరును మహబూబునగరు, నల్లగొండ, వరంగలు కరీంనగరుజిల్లాలలోని మహారాజులలో కొందరును దాదాపు అన్ని జిల్లాలలో శ్రీరసుచిరం జీవులలో కొంద[illegible] మా మండలియందు సభ్యులుగా చేరియున్నారు.

సనాతనమైనదనుటచేతను, అన్నివర్ణములవారికిని సంబంధించినదనుటచేతను మామండలిని వర్ణాశ్రమధర్మమండలిగా ఆలోచించి పైసనాతనాచారము తప్పనా, తగ్గనా, తగ్గని యో మా వృత్తిమెట్లు, తగినదేయైనచో వర్ణాశ్రమధర్మజ్ఞులవారిగా ఎవరికెంతవరకు ఆచరించుటకు అధికారము గలదు, అనుదిరయముల తీర్మానించుకొనవలసియుండెను. అంతేగాని మీరు తీర్మానించి, మా హక్కు తల్పిఅనగా మా హక్కు నకళంగము లగించినారు గనుక తమకుయు న్యాయముప్రకారము తగినవర్గ మేలటీసుకొనవలెనుదో వివరముగా జవాబునివ్వగలరు.

సభకుఅనుజనంవాసించిన కేంద్రసంఘమువారే బాధ్యులో కేంద్రసంఘకార్యదర్శిగారే బాధ్యులో అనుమతియొసంగిన ప్రభుత్వమువారేబాధ్యులో సభనుఆహ్వానించిన ఆహ్వానసంఘమువారే బాధ్యులో తీర్మానమునకనుమతియొసంగిన మహాసభాధ్యక్షులే బాధ్యులో ఏవిషయమును నిర్ణయించినవిషయ నిర్ధారణసభ్యులే బాధ్యులో, తీర్మానించిన ప్రతినిధులే బాధ్యులో మాకు తెలియక పోవుటచేతను, న్యాయమును దనవుకున్న వాడుకొరకు పోవుటచేతను ఈజాబులేఖండా సభవారినివ్వ జాబు మా సనాతనులలో లేకపోవుటచేతను, పైనయెవరి యొక్క వ్యాయమవలనైనదియు తెలియక పోయిన్యాయమేమ అంతమా త్రమువ ఎవరికోయనుకొని యూరకుండ సభ్యుల బాధ్యులు [illegible] ష్టుత్తరమునకు క్రమము వెంట నేయువ్వవలయును లేనిచో హక్కు అట్టి చేసినందులకు పర్యాలోచింపుకొనబడును.

ఇట్లు విధేయుడు
సనాతనాచార వర్ణాశ్రమ
ధర్మమండలి సభ్యుడు.

రాయచూరులో విద్యుద్దీప ప్రారంభోత్సవము

ప్రభుత్వ ప్రకటనశాఖ

రాయచూరులో స్థాపింపబడిన యెలెక్ట్రిక్‌పవర్ యంత్ర ప్రారంభోత్సవసమయమున ఆప్కారిశాఖా కార్యదర్శియగు నవాబ్ ఆలి నవాజ్‌జంగ్ బహదూర్ గారు సదరుప్రారంభోత్సవమును అనుగ్రహముతో జరిపిన ప్రిన్సుదాలాషాకో మోజమ్‌జాహ బహదరుగారికి యీక్రిందివినతిపత్రమును సమర్పించియుండిరి

ఏ. ఘ. వ. నిజాంప్రభువుగారు అనుగ్రహించి ప్రిన్సు వాలాషాక్ గారిని యీపవిత్రహస్తము ప్రారంభోత్సవమును జరుపవచ్చి వారిసేవకులమగు మనలను యెంతో సన్మానించినవారైనారు. ప్రిన్సువాలాషాక్ గారు యీఉత్సవమును జరుపుటకై యిక్కడికివచ్చుట యు ఆప్కారిశాఖయొకలకు, జిల్లాయలెక్ట్రిసిటీశాఖయొకలకు వారికెగల అభిమానమునకు మరియు చిహ్నమాత్రమేగాక రాయచూరుయొక్క అదృష్టమునకు మంచిప్రకాశమును ఆపాదించగలదని యీ దినమున్ను ౧౩౪౭ ఫసిలీలో ప్రారంభించి యీపనికై సాలీనా ౫౬,౫౦౦౦రు మంజూరుచేయబడెను మరియు ఒక్కొక్కటి ౩౫ అశ్వశక్తులుగల మూడుఇంజనులు [illegible] మెయినుకు నిమిత్తము [illegible] రు. ౩,౫౦,౦౦౦రు ఖర్చుచేయబడెను ఈక్రిందివి పెట్టబడినవి.

(౧) మెస్సర్సు కాకుకెంజీ కంపెనీ, చౌరంగా ఆండ్ కంపెనీ, జి. జనరల్ యెలక్ట్రిక్ అండుకో.

రాయచూరులోనుండు దాదాపు ౬౦౦౦౦ మంది జనమునకు త్రాగుటకును సప్లైచేయుటకు ఒకకిరు సముద్రగానుండి, చాలకాలముగాప్రభుత్వమువారిచే పరిష్కారమునకై ఆలోచింపబడుచుండెను. ఇప్పుడు యీపవిత్ర హస్తముచేయుటచేత అనుకున్నగూన పరిష్కారమయినది ఆగొప్ప వనరయిన తీర్చు బడియెగాక, యీపవిత్రహస్తముద్వారాపరిశ్రమలు, పిండిగిర్నీలు, చమురుగిర్నీలవంటి యితరపరిశ్రమలుస్థాపించి వృద్ధిచేయుటకు సహాయకారికాగలదు. ఇవన్నియు నిజముగా ఈ స్వామినిపొందిన లాభములె [illegible] లాభములు ఈ విద్యుద్దీపముప్రకాశము రాత్రులందు కటికచీకటులనుపొంది, గృహములలో ప్రకాశమును యిచ్చినప్పుడు ప్రజలకుకలిగిన ఆనందమే వారికిసంతోషము. ఏ. ఘ. వ. నిజాముగారియొక్కయు వారికుటుంబముయొక్కయు ఆయురైశ్వర్యములకై హృదయపూర్వక ప్రార్థనకాగలము. ఏ. ఘ. వ. ప్రభువుగారికి తమప్రజల యాగక్షేమములయందుగల శ్రద్ధచే యీప్రాంతములోనుండుకరువు, వికరితభరలుపోగొట్ట సంపదసియుగల్గినట్టితమను యీపవిత్రహస్తము విజ్ఞానముకలిగియుండి సృష్టి చేయుటకేగలదని ఆశించుచున్నారు.

ఇక ప్రిన్సువాలాషాక్ గారిని క్రమమానములతో రాయచూరును వెలిగింపవలసినదిగ వినయముతో ప్రార్థించుచున్నాము.

ప్రిన్సువాలాషాక్ గారి ప్రత్యుత్తరము.

„రాయచూరికి నాకాక, యిక్కడిజనుల క్షేమసుఖము మవృద్ధిచేయుటకు సంబంధించిన ఒకఉత్సవములో పాల్గొనుటకు అవకాశము చాలసంతోషమునుగుచున్నది.

ప్రజలక్షేమసంపదలకై సాధనములను సమకూర్చుట ప్రజాగరిక ప్రభుత్వమునయును ప్రధానవిధియై యున్నది. ఈదినమున ఆప్కారిశాఖయందలి అధికారులు శ్రద్ధతో చేసిన ప్రయత్నముల పలితములను [illegible] వారికి మెచ్చుకొనవలసియున్నది.

ప్రజలకుపయోగించు విషయములలో ఎంతవరకు రాకపోవు అను [illegible] మాత్రము దృష్టిలోనుంచుకొనుట మంచిదికాదు. స్పష్టముగా [illegible] [illegible] మనచేతిక్కువైనను, నాష్టము రొక్కమైనను [illegible] ఈపనులుచేయుటకుచుండ [illegible] చేయవలయును [illegible] ప్రజలకు లాభమును [illegible] నగరాభివృద్ధిసంఘము [illegible] నేనేనముందుచుచున్నాను.

నాకుజూపిన యీజిల్లాస్థానస్థలము యిప్పుడు పక్కజిల్లాస్థానస్థలములకంటే [illegible] యెలవన దీనికి బలీహాయసంబంధములగలవు. మంచి నటకేపల్లాలు పెట్టించబడుచున్నవి వృద్ధిపొందగలవు. ఈ స్థానీయులు [illegible] ప్రజాసంపదయు క్షేమమును యెప్పటికిని వృద్ధికేయుచుండగలవు.

నేను యీపవిత్రహస్తము వెలువబడినట్లు ప్రకటించుచు రాయచూరుయొక్క భవిష్యత్తు యీయాంత్రశక్తి ప్రకాశవంతముగా నుండగలదని ఆశించుచున్నాను.”

రాయచూరులో వ్యవసాయ ప్రదర్శనం

రాయచూరులో ప్రభుత్వమువారి మెయిక్ యస్పత్రి హొటలు ఫారములో ౧౯౩౫ జనవరి [illegible] తేదీనాడు ఇదివర కెన్నడుగాని జరిగియుండనివిధమున వ్యవసాయప్రదర్శనము జరుపబడెను. జిల్లాఅంతటినుండి వ్యవసాయకులు ప్రదర్శనముచూచుటకు ఆహ్వానింపబడిరి. వారికి బండిఖర్చియు, భోజనమును ఒసంగబడెను. ప్రదర్శనములో అనేకశాఖలువిభజింపబడెను. ఆయాశాఖలను పర్యవేక్షించుచున్న అధికారులుమూ చివచ్చినవారికి ఆయాశాఖల కార్యములనుగూర్చి బోధపరచి

ల విధరకములు, ప్రతిని పొలములలో వేసియున్న విధమును వివిధరకముల రబ్బీ పైరులను వేసియున్న విధమున్ను చూపబడెను. మఱియు ఖుష్కీ సేద్యమునే పైరుపెంచుట యితరములగు పైరసంబంధములైన పరిశోధనలు విశదీకరింపబడెను వివిధరకములసేద్యపు పనిముట్లును ప్రదర్శింపబడెను. మేలిజాతివిత్తనములు, యెరువులు మొదలగునవి ప్రదర్శింపబడి వాని ప్రయోజనములు బోధింపబడెను. తోటపనుల శాఖలో, వివిధరకములపండ్లు, కూరగాయలు, పూలచెట్లు ప్రదర్శింపబడెను. పాట్లువ్యాప్తి, యింకను తోటపనుల సంబంధములగు యితరపనులు ప్రదర్శింపబడెను. వృక్షశాస్త్రశాఖలో నేలుబాపప్పును, ఆముదములును, జొన్నలును, గోధుమలును, చూపబడెను ఒక్కొక్కదానిలాభములు తెలుపబడెను. క్రిమిశాస్త్రశాఖలో పైరకు నష్టము కలిగించు ముఖ్యములైన తెవులుపురుగులు ప్రదర్శింపబడెను. వీటి జీవితరహస్యములును వీటి ఉపద్రవము తప్పించుటకు మార్గములును విశదపరచబడెను వ్యవసాయశాఖవారు శ్రేష్ఠములగు వ్యవసాయపద్ధతులవలన కలుగులాభములగుచూపు నాటకమునొక దానిని ప్రదర్శించిరి.

స్థానిక వార్తలు

ఆరోగ్యవ్యాధులవార నివేదిక

హైదరాబాదు నగరము, చుట్టుప్రక్కలు

ప్లేగు.

జనవరి ౧౯ శనివారముతో అంతమగువారములో ౭ గురికివ్యాధి సోకిరి ౫ గురు చనిపోయిరి. పరిసర గ్రామములలో ౫ గురికిసోకిరి యిద్దరుచనిపోయిరి. గతివారమున ఈ వ్యాధితో యితరప్రాంతములనుండివచ్చినవారిలో ఒకరు చనిపోయిరి.

ప్లేగుతగిలి చచ్చినయెలుకలు ౧౯ యిండ్లనుండి తీయబడినవి ప్రతిసందర్భములోను ఎలుకచచ్చినయిల్లును దానిచుట్టుప్రక్కలయిండ్లను మంచిఫలితమిచ్చునట్లు పరిశుభ్రము చేయబడి పొగవేయబడినవి.

ఎలుకలు, బోనులతో ఎలుకలచంపుట యింకను జరుగుచున్నది. ఎలుకకలుగల పొగవేయబడి పూడ్చి వేయబడుచున్నవి.

ఈవారములో ౫౨౨౧ ప్లేగుటీకాలు వేయబడెను.

మెదడు వెన్నెముకజ్వరము

ఈ జ్వరమువలన యొకడు విసాతేషను ఆసుపత్రియందు చనిపోయెను. ఇతడుయింతకుముందే ఈవ్యాధితగిలియుండెను.

స్ఫోటకము: కలరా

స్ఫోటకము లేక కలరారోగులెవరుగాని చికిత్సకై విసాతేషను ఆసుపత్రియందు ప్రవేశించలేదు.

నగరారోగ్యము బాగుగనేయున్నది.

హిజ్ ఎక్సలెన్సీ ప్రధానామాత్యుని దౌరాకార్యక్రమము

[ఇ ఫ్రొర్మేషను బ్యూరో]

వారము	తారీఖు	
మంగళవారము	౨౯-౧-౧౯౩౫ / ౨౯-౪-౪౪	ఉదయము ౭ గంటలకు హైదరాబాదునుంచి వుద్గీరుకు ప్రయాణముచేయుట. వుద్గీరులో నిలుచుట.
బుధవారము	౩౦-౧-౧౯౩౫ / ౨౭-౪-౪౪	స్థానికమగు ప్రభుత్వకార్యాలయములయొక్కయు స్కూళ్లయొక్కయు తనఖీ కోటను చూచుట
గురువారము	౩౧-౧-౧౯౩౫ / ౨౮-౪-౪౪	ఉద్గీరునుంచి ఆహ్మదుపూరు చేరుట స్కూళ్లు ప్రభుత్వకార్యాలయములు తనిఖీచేసి వుద్గీరుకువచ్చుట.
శుక్రవారము	౧-౨-౧౯౩౫ / ౨౯-౪-౪౪	ఉద్గీరునుంచి చేకరుచేరుట.
శనివారము	౨-౨-౧౯౩౫ / ౩౦-౪-౧౩౪౪	స్కూళ్లు, సిటిపనులు, ప్రభుత్వకార్యాలయములు తనిఖీ చేయుటకై లాతూరు వెళ్లుట చెకూరుకు తిరిగివచ్చుట.
ఆదివారము	౩-౨-౧౯౩౫ / ౧-౫-౪౪	ఉదయము చుట్టుప్రక్కగ్రామముల తనిఖీచేయుట చెకూరువిడిచి పర్లీయందు ఆగుట
సోమవారము	౪-౨-౧౯౩౫ / ౨-౫-౧౩౪౪	మోమినాబాదుచేరుట, స్కూళ్లు ప్రభుత్వ కార్యాలయములు తనఖీచేయుట. పర్లీకితిరిగివచ్చుట.
మంగళవారము	౫-౨-౧౯౩౫ / ౩-౫-౧౩౪౪	పర్లీ చుట్టుపట్టునుండు గ్రామములచూచుట.
బుధవారము	౬-౨-౧౯౩౫ / ౪-౫-౧౩౪౪	పర్లీవదిలి బీదరునందు ఆగుట.
గురువారము	౭-౨-౧౯౩౫ / ౫-౫-౧౩౪౪	జోహీరు చేరుట
శుక్రవారము	౮-౨-౧౯౩౫ / ౬-౫-౧౩౪౪	వుదయము జోహీరు వదులుట.
శనివారము	౯-౨-౧౯౩౫ / ౭-౫-౧౩౪౪	వుదయము ౧౧ గంటలకు హైదరాబాదు చేరుట.

ప్లేగు నివేదిక

౨౦ యిస్ఫందారు ౧౩౪౪

చాదర్‌ఘాట్ మొగల్‌పురా కాచీగూడ యిండ్లలో ఎవ్వరికిని వ్యాధి గనుపడలేదు. ఒక్కడును మరణించలేదు. క్రొత్తగా విశేషములో యెనిమిదిమంది చికిత్సాలయములో చికిత్సపొందుచున్నారని ప్లేగు కమిషనరుగారి ద్వారా తెలియుచున్నది.

పాఠశాలకు మహారాజా బహద్దరుగారి సహాయము

తేది ౨౦ యిస్ఫందార్ ౧౩౪౪ ఫ॥

హిజ్ యెక్సలెన్సి మహారాజా శ్రీకృష్ణప్రసాదు బహద్దర్ యమీనుల్ సల్తనత్ గారు మదరసె అన్వారుల్ ఉలూం పాఠశాలకువచ్చియుండిరి. ఇదివరకు యెన్నియోసార్లు ఆపాఠశాలను సందర్శించియుండిరి. ఇక్కడ విద్యార్థులయొక్క విద్యాభివృద్ధిని, ఉపాధ్యాయులయొక్క కృషిని కొనియాడుచు. వీరయీపాఠశాలకు సహాయముచేయు వాగ్దానముచేసినారని తెలియుచున్నది. మరియు శ్రీయుతదోస్తుమహమ్మద్‌ఖాన్ జాగీర్దార్ గారు జాఫర్ఆబాద్నివాసులు ఆపాఠశాల విద్యార్థి వృత్తికై మాసమునకు ౫౦ యివ్వగలనని వాగ్దానము చేసినారని విద్యాశాఖ కార్యదర్శులగు శ్రీయుత మహమ్మద్ జవాహర్ ఖాన్‌గారు తెలుపుచున్నారు.

నవాబ్ అస్గర్‌యార్జంగుగారి యాత్ర

హైదరాబాద్ ౧౯ యిస్ఫందారు ౧౩౪౪ ఫ.

నేటిసాయంత్రము హజ్‌యాత్రార్థమై (హజ్‌కు) శ్రీయుతఅస్గరుయార్జంగుబహద్దరు (మకుజ్ అదాలత్ అలియా) గారు నాంపల్లిస్టేషనులో చేరియుండిరి. వీరిని సాగనంపుటకు పలువురుగొప్పవారువచ్చియుండిరి. యాత్రార్థిని పుష్పమాలాలంకృతునిచేసి, దేవుడుమిమ్మురక్షించుగాక అనుచుజయజయధ్వానములు గావించుచుండినవారిపేరు క్రిందపేర్కొనబడినవి శ్రీయుతనవాబ్‌మిర్జాయార్ జంగ్‌బహద్దరు, శ్రీనవాబ్‌ఫఖర్‌యార్జంగ్‌బహద్దర్ శ్రీరాజాబహద్దరుగిరిరావుగారు, రాజాబహద్దర్‌సర్‌విశ్వేశ్వరనాథ్, నవాబువాజిద్‌యార్జంగుబహద్దర్, నవాబుసాహెబ్‌జంగ్‌బహద్దర్, నవాబ్ మాసుఖుయార్జంగుబహద్దరు నవాబుఆజ్గర్‌యార్జంగ్ గారు.

శాసనసభ తేది మార్పు.

(ప్రభుత్వ ప్రకటన శాఖ)

౨౦ ఇస్ఫందారు ౧౩౪౪ఫ.నాటికై యేర్పాటుచేయబడిన హైదరాబాదు శాసనసభ సమావేశము ఆరోజు సెలవుదినము కావున ౨౭ యిస్ఫందారు ౧౩౪౪ ఫ. నాటికి మార్చబడినది.

నిజాంరాష్ట్రమందు ధరలు


౧౩౪౪ ఫసలీ దైనెల నెల రెండవ పక్షములో నిజాం రాష్ట్రమందు నగరములోను, వివిధ జిల్లాలలోను ధాన్యాదులధర లెట్లుండెనో క్రింద పట్టికవలన తెలియగలదు. హాలీ సూపాయి ౧ కి ఎన్ని శేర్లు, చటాకులు ఉండెనో తెలుపబడినవి.

జిల్లాలు	మొదటిరకపు బియ్యము	మొదటిరకపు పప్పు	రెండవరకపు పప్పు	గోధుమలు	జొన్నలు	సజ్జలు	రాగులు	మొక్కజొన్నలు	ఉలవలు	ఉప్పు
హైదరాబాదు నగరము	8_ 0	......	...	8_ 0	9_ 8	12_ 0	...	...	9_ 4	9_ 0
వరంగల్లు	9_ 0	7_14	20_ 0	7_11	14_11	14_15	...	15_ 1	8_ 9	9_ 1
కరీంనగరు	10_ 1	18_10	20_11	7_14	12_ 2	......	...	12_ 11	9_ 1	8_15
ఆదిలాబాదు	8_ 1	15_ 2	18_ 2	8_ 5	13_15	......	...	14_ 9	11_ 6	8_ [illegible]
మెదకు	8_ 8	18_12	20_11	8_15	11_ 8	11_ 0	16_ 0	18_ 0	9_ 2	8_11
నిజామాబాదు	10_10	18_ 1	19_ 9	9_ 5	11_ 5	......	...	13_ 8	10_ 8	8_14
మహబూబునగరు	7_13	19_ 1	20_10	7_ 0	14_ 8	14_ 0	16_ 9	...	7_15	7_15
నల్గొండ	10_ 0	22_ 0	24_ 5	6_14	16_12	16_15	......	18_ 8	11_ 1	9_ 3
ఔరంగాబాదు	7_ 6	......	...	10_ 6	15_ 2	12_ 8	4_ 0	16_ 0	11_ 5	9_ 1
బీడు	6_13	12_ 0	16_ 0	9_ 2	14_10	[illegible] 1	...	...	11_ 3	8_18
నాందేడు	7_13	14_ 8	18_ 0	8_13	11_11	11_ 8	..	...	11_ 8	8_ 1
పర్భణి	7_13	.....	17_ 0	9_ 9	15_13	10_ 8	..		10 14	9 5
గుల్బర్గా	6_ 3	16_ 0	15_ 5	7_ 1	10_ 9	12_ 8	6_ 0		7 10	8 7
ఉస్మానాబాదు	7_13	......	...	10_14	12_14	11_15	.		11 12	8 1
రాయచూరు	5_14	24_14	14_ 6	7_ 0	10_ 9	10_ 4	.		6_ 9	8 0
బీదరు	7_15	......	16_ 0	9_14	10_11	12_13	.		10_ 5	8_ 8

భారతస్త్రీ సమస్యలనుగూర్చి మహాత్ముని అభిప్రాయములు



కల్యాణి కుట్టెమ్మగారితో ముఖాముఖి సంభాషణ



సంతాన నిరోధమార్గములు, సహాధ్యయనము

ఢిల్లీ; జనవరి ౧౮:—

కొచ్చిన్ సంస్థానమునుండి కల్యాణి కుట్టెమ్మగారు కరాచీలో జరిగిన అఖిలభారత మహిళాసభకు ప్రతినిధిగా వెళ్లి అటనుండి ఢిల్లీవచ్చి మహాత్ముని బసలో మహాత్మునికి అతిథిగానున్నారు. ఆమెకును మహాత్మునకును జరిగిన సంభాషణ యీ దిగువను వివరింపబడెను.

కుట్టెమ్మగారు:—నేను భారతమహిళాసభకు వెళ్లితిని. ఆసభలో మిక్కిలి ధనవంతులయొక్కయు మధ్యతరగతులలో కలిమంతులయొక్కయు ప్రతినిధులు మాత్రమే కలరుగాని భారతదేశమునందలి అన్ని స్త్రీసంఘముల ప్రతినిధులును లేరు. భారతమహిళాసంఘము భారతమహిళల కందరికినిగూడ ప్రతినిధి కావలెను—మీ సలహాయేమి?

మహాత్ముడు:—స్త్రీలు గ్రామములలో గృహపరిశ్రమ లన్నిటిని మరల లేవదీయవలెను. ముఖ్యముగా రాట్నముపై నూలువడుకుట మున్నగు ఖద్దరు పరిశ్రమకు సంబంధించిన పనులను చేయవలెను. గ్రామములలో తయారుచేయబడిన సరుకులనే వాడవలెను. యీరీతిగా గృహపరిశ్రమల కత్యధికముగ ప్రోత్సాహము నియ్యవలెను.

కు:—చిన్నతనమునుండియు బాలురకును బాలికలకును ఒక్క పాఠశాలలోనే చదువుచెప్పుచుండునెడల యిప్పుడున్న మోహాధిక్యము తొలగునా?

మ:—పాశ్చాత్యదేశములలో ఈపద్ధతి నవలంబించిరిగాని దానివలన మోహాధిక్యత తొలగలేదు. పెక్కువత్సరముల పూర్వము నేనుకూడ ఈపద్ధతి నేర్పరచితిని. నేనును నా భార్యయును ఆశ్రమములోని యువతులను యువకులను అందరును ఒకచోటనే పడుకొనునట్లుకూడ నేనేర్పాటు చేసితిని. దానివలన చివరకు అనుచిత కార్యములు జరుగుటయే తటస్థించినది.

కు:—ఘోషాపద్ధతిగల కుటుంబములలో [illegible] కలుగుటలేదా?

మ:—కలుగును. బాలురకును బాలికలకును ఒక్క బడిలో చదువుచెప్పుటవలన కలుగుఫలితములను నిర్ధారణ [illegible]

అందువలన తరువాత పాఠశాలలలోగూడ కట్టుబాటు సహచర్యము సహజముగ నేర్పడగలదు.

కు:—నేను ఉపాధ్యాయినిగనుండుటచే విద్యార్థులతో బాగుగా కలిసిమెలిసి యుంటిని: వారిలో యౌవనారంభదశలో కొందరు అజ్ఞానమువలనను మూర్ఖశిఖల చెడుసలహాలను విన్నందువలనను సకల ఆరోగ్యమును పాడుచేసికొను అలవాట్ల నవలంబింపసాగిరి. పాఠశాలలలో బాలురకును బాలికలకును స్త్రీపురుషుల కలయికకు సంబంధించిన శాస్త్రమును [సెక్సు హైజీను] దిట్టమైనరీతిగా బోధించుటవలన చాలమేలు కలుగదా?

మ:—నిస్సంశయముగా కలుగును. ఈ విషయములను బాహాటముగా బోధించుటకు నాకెట్టి ఆక్షేపణయును కనబడదు. [illegible] మనరహస్యావయవములనుగూర్చికూడ మనమేల చెప్పగూడదు?

కు:—సంతాననిరోధమునుగూర్చి వివాహితలైన స్త్రీలతో నేను చర్చించితిని. పెద్దపెద్దకుటుంబములుగల [illegible] చాలమంది బిడ్డలుగలకుటుంబములలో పురుషుల నిర్బంధమువలననే స్త్రీలు సంతానవతులగుట తటస్థించుచున్నట్లు నేను తెలిసికొంటిని. స్త్రీలు వోటుచేయుటకును శాసనసంఘసభ్యులుగా నుండుటకును వారికి హక్కులుండవలెనుగాని పురుషునితో సంభోగము చేయుటకును చేయకపోవుటకును [illegible] స్త్రీకి హక్కులుండవలెను [illegible] స్త్రీకి సంపూర్ణ స్వాతంత్ర్యముండవలెను. ఒక స్త్రీకి చాలమంది బిడ్డలు పుట్టుటవలన ఆమె ఆరోగ్యము చెడిపోవుచున్నది. బిడ్డలు పుట్టుటచేత [illegible]

[illegible]ములుగా సంతానమే కలుగుచున్నది. స్త్రీపురుషులు ఇంద్రియనిగ్రహమునకు నలవడక సంభోగము నాచరించుట మిక్కిలి గొప్పతప్పుకాని యది అందరికిని సాధ్యముకాదు గాన సంతాననిరోధపద్ధతుల నవలంబించుటయే సాధనాంతరమని నేను తలచుచున్నాను; మీ అభిప్రాయమేమి?

మ:—సంతాన నిరోధపద్ధతులవలన స్త్రీలకు ఆత్మశరీరములపయి స్వాతంత్ర్యము లభించునా? [illegible] స్త్రీలను భర్తలు నిర్బంధించినపుడు స్త్రీలు లొంగిపోగూడదు. నేను సంభోగమునకు సమ్మతించను అని నిర్భయముగా చెప్పవలెను. పాశ్చాత్యదేశములలోవలె మనదేశమునగూడ సంతాన నిరోధపద్ధతుల నవలంబించునెడల మహానరకము కల్గును. స్త్రీలకును పురుషులకునుగూడ మెదడు మెత్తబడును. మనస్థైర్యము తొలగిపోవును. వారు మానసికముగను నైతికముగను చాలవరకు శారీరకముగనుగూడ నిరుపయోగులగుదురు: సంభోగమును కోరుటలో పురుషులకే మిక్కిలి అధికముగ [illegible] నేనంగీకరించెదనుగాని స్త్రీలుగూడ నాదాపుగా నట్టిస్థితిలోనే యున్నారని చెప్పక తప్పదు. ఇద్దరును కలసియే యిట్టి పాపకార్యములను చేయుచున్నారుగాన స్త్రీలు తమగౌరవమును మరచిపోవక పురుషులు [illegible] తమ్ము కోరినపుడు మేమంగీకరింపమని స్త్రీలు అనగా భార్యలు నిర్భయముగా తెలుపవలెను.

కు:—మనదేశమున స్త్రీలకు ప్రత్యేకముగా నట్టి అస్తిత్వము లేదు గాన [illegible] నిరాకరించినచో చాల కష్టపడవలసివచ్చును. ఆవిధముగ నిరాకరించిన స్త్రీకి ఏవిధమైన సౌకర్యముకూడ నియ్యనక్కరలేదని న్యాయశాస్త్రమే విధించుచున్నది.

మ:—ఇది స్త్రీలలో చాలకొద్దిమందియొక్క స్థితిమాత్రమే. మనదేశమునందు భారతీయకుటుంబములలో స్త్రీల సామాన్యస్థితి మిక్కిలి హెచ్చుగానుండును. స్త్రీలకట్టి ఇబ్బందులు చాలతక్కువ.

కు:—ఇప్పుడు సంభోగలాలసత్వము చాలమితిమీరిపోయినది. ఇట్టిపరిస్థితిలో సంతాననిరోధపద్ధతులమాత్రము దీనిలో [illegible]?

మ:—మనదేశమున సంభోగలాలసత్వము మాత్రమేగాక [illegible] వ్యభిచారముగూడ చాల అధికముగానేయున్నదనిగాని సంతాననిరోధమువలన దీనికి మరింతబలము కలుగునేగాని నిరోధము కలుగదు. మనదేశమున వ్యభిచారమునకింతవరకులేని గౌరవముగూడ నిటుపైని దీనివలన కలుగగలదు.”

కు:—చాలమంది బిడ్డలను కనుటవలన భార్య చాలచిక్కుల నొందుచున్నప్పుడును భార్యగాని భర్తగాని ఆరోగ్యస్థితిలో లేనప్పుడునుగూడ సంతాననిరోధపద్ధతి నవలంబింపగూడదా?

మ:—దానినెంతమాత్రము నవలంబింపగూడదు. దానికిట్టి సాధనమొకమిచ్చినచో అది పూర్తిగా వ్యాపించిపోవును. అపుడు స్త్రీలును పురుషులును కేవలము సంభోగముకొరకే జీవించుచుందురు. సంతాననిరోధపద్ధతులవలన పాశ్చాత్యదేశములలో వ్యభిచారము పెరిగినది. కొంతకాలమునకు దీని అనర్థమును పాశ్చాత్యులుకూడ మిక్కిలి బాగుగానే తెలుసుకొనగలుగుదురు. ఇటలీలో చాలమంది బిడ్డలుగలకుటుంబములకు ముసోలినీగారు ధనసహాయము చేయుచున్నారు.

కు:—ఫిరంగులకు తిండికై ప్రజలు హెచ్చుమంది కావలెనని ముసోలినీగారు కోరుచున్నారేమో.

మ:—ఇంగ్లాండు మొదలగుదేశములవారు సంతాననిరోధసాధనముల నుపయోగించుటలేదా?

కు:—మనదేశమున దారిద్ర్యము మిక్కిలి హెచ్చుగాను [illegible] అధికముగా పెరుగుచున్నది.

మ:—[illegible] ప్రజలను [illegible] సంతాననిరోధసాధనములను వాడుట [illegible] కేవలము [illegible] మన [illegible] ప్రత్యేకపద్ధతుల నవలంబించుచుందుము. [illegible] వాడుకలనీయుండుము.

కు:—సామాన్యముగా స్త్రీలకును పురుషులకును ఇంద్రియనిగ్రహము సాధ్యమగునా?

మ:—పరిస్థితులనుకూలముగానున్నచో నది సాధ్యమగును. మనుష్యులలో విద్యాధికులు [illegible] సంతాననిరోధసాధనములు వారికి మాత్రమే [illegible] ఆహారము [illegible] పద్ధతుల నవలంబించుచున్నారు. అందువలన వారికి [illegible] మిక్కిలి సులభముగానే లొంగిపోవుదురు.

కు:—అట్లైనచో మనదేశమున మితిమీరియున్న సంభోగలాలసత్వము తొలగుటకు స్త్రీలను పురుషులను తమదృష్టిని చిత్రకళలు, సారస్వతము, ప్రకృతిశాస్త్రములు మున్నగువాటివంకకు త్రిప్పుటవలన లాభముకలుగునా?

మ:—వారు వీటిపయిని తమమనములను పూర్తిగా లగ్నము చేయగలిగినచో మేలుకలుగును. కాని ఆహార పానీయముల విషయమున మనము కొన్ని నియమముల నవలంబించవలెను. శరీరము మనసును పరిశుద్ధముగానుండవలెను. శరీరము విషయమునను మనసు విషయమునను మనము చాలశ్రద్ధచూపవలెను.

కు:—సంతానము కలిగిన తరువాత వారు వివాహము చేసుకొనగూడదనుచట్టము మనదేశమున యిప్పుడు లేదు. కొడుకుపుట్టనిచో స్వర్గము లభించదని హిందువుల ధర్మశాస్త్రములు విధించినవి.

ఇట్టిస్థితిలో తగిన యేర్పాటు చేయనిచో హిందూజాతి కాలక్రమమున పూర్తిగా నశించును. జర్మనీలో హిట్లరుగారి పరిపాలనక్రింద సంతానములు [illegible] మనముగూడ [illegible] నవలంబింపదగునా?

మ:—మనదేశమున హిందువులలో శ్రాద్ధములు పెట్టువారు పెక్కుకోట్లమంది యున్నారు. హరిజనులు [illegible] మనదేశమున నైతికపద్ధతి నవలంబించుట [illegible] నేను తలంచెదను. చిరకాలమునుండి వ్యాధులచే బాధపడుచున్నవారు బుద్ధిపూర్వకముగా [illegible] సంతాననిరోధకములలో నే చేరుదురు. స్త్రీలను దీనిని వాడనిచ్చినచో, స్త్రీలకంటె పురుషులకే సంభోగవాంఛ, లేక గాఢమోహము అధికముగాన వారు బుద్ధిపూర్వకముగా [illegible] నవలంబింపవలెను.

మ:—ఆశ్రమములలోకూడ కొందరు [illegible] కొద్దిసంఖ్యాకులగు స్త్రీలును పురుషులును [illegible] యుండెదరు.

(ఆంధ్రపత్రిక తర్జుమా)

బెంగాలీల రాష్ట్రాభిమానము

కలకత్తా జనవరి ౧౮:—

కలకత్తా కార్పొరేషను హెల్తు ఆఫీసరు ఉద్యోగము ఖాళీ యగును. దీనిగూర్చి ప్రకటన చేయబడినది. నెలకు జీతము ౧౨౦౦ మొదలు ౧౫౦౦ [illegible] ౧౦౦ రూపాయలు. బెంగాలీలు మాత్రమే దరఖాస్తులను పంపవలెనను తీర్మానమును ఎం.ఎం బర్మను గారు ఉపపాదించిరి. [illegible] మేయరుగానుండిన ఎస్. కె. బాసుగారు దీనినిబలపరచిరి. జాతిమతవిచక్షణలేనందున [illegible] బెంగాలీలకు [illegible] మేయరుగానున్న [illegible]

బర్మనుగారు తీర్మానమును ఉపసంహరించుకొనిరి.

మౌనస్వామి అమెరికాలో ఫిలించేయుట

నిరంతరము మౌనవ్రతము [illegible] ఆర్.కే. సర్వోత్తమరావు గారికి [illegible] కంటివార్తనందినది.

మంత్రములకు మామిడికాయలు రాలునా?

శ్రీపాద [illegible] శాస్త్రిగారి జవాబు

[illegible]

ఈ నెల ౧౬వ తేది ఆదివారం సాయంత్రం ౫౹౹ గంటలకు మదరాసు [illegible] వీధిలో ౧౩ నెం. ఆంధ్రమహాసభా భవనములో మదరాసు హైకోర్టు జడ్జి సర్. వేపా రామేశం పంతులుగారి అధ్యక్షతక్రింద జరిగిన సభలో శ్రీ శాస్త్రిగారు మంత్రశాస్త్రము, శ్రీ ఆంజనేయస్వామిగారి మహిమలను గురించి ఉపన్యసించిరి. శ్రీయుతులు వేమవరపు రామదాసు బి. ఏ. బి. ఎల్., దేశోద్ధారక విశ్వనాథ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు, వేమవరపు వేంకటాచలం యం. ఏ. బి. యల్. [illegible] లక్ష్మీనారాయణ పంతులు, [illegible] శేషగిరిరావుపంతులు, [illegible] రామకృష్ణారావుపంతులు, బి. ఏ. గోపాలకృష్ణారావు, యం. రామచంద్రయ్య బి. ఏ. బి. ఎల్. గారు మున్నగువారు సభనలంకరించిరి. అంతట శ్రీ వేమవరపు రామదాసుపంతులుగారు ప్రెసిడెంటుగారిని శ్రీ శాస్త్రిగారిని పుష్పమాలాలంకృతులను చేసిరి. మంత్రశాస్త్రము చాల గొప్పదైనదనియు ఆశాస్త్రము అభ్యసించుటకు [illegible] సాధ్యపడదనియు, యెట్లుండవలెనన్నది, మంత్రములు ఉపదేశించుటకు ఉపదేశం పొందుటకు ఆవరణము మొదలైన ఏర్పాట్లు చూచి ఉపదేశించుటకు [illegible] మంత్రములు, యేయే సమయములలో ఆచరించవలెనన విధులు, అధర్వవేదమంత్రములు యెన్ని యున్నవి, [illegible] ఆచరించి త్వరలో సిద్ధిపొందగల మంత్రములు, అస్త్రములు, [illegible] ఉపయోగములు, వాటిని ప్రయోగించవలసినవిధి, వాటి ఉపసంహారములు, కాలనిర్ణయము, గ్రహమంత్రములు, శివమంత్రములు, మరి [illegible] ఉపదేశించునపుడు ఆమంత్రములకు చేయవలసిన సంస్కరణములు, గ్రహదోషాలయందు యేయేమంత్రము ఉపదేశం పొందుటకు అర్హతగలరు, మంత్రములు సిద్ధిపొందుటకు కాలనిర్ణయము, మంత్రములవల్ల రోగములు భూత ప్రేత పిశాచ సంకటములు నివారణ కాగల చికిత్సావిషయములు, మున్నగు పలు విషయములనుగూర్చి ఆయుర్వేద ప్రమాణములతోను ఇతిహాసములతోను, ఆంజనేయస్వామిగారి పుట్టుక, వారి అవతార మహిమ, వారిని ఆరాధించిన ముఖ్యులు వగైరాలకు కలిగిన ఫలితములు మున్నగు విషయములనుగూర్చియు శాస్త్రిగారు రెండుగంటలసేపు ఉపన్యసించిరి.

ఉపన్యాసమధ్యలో శ్రీయుత [illegible] పంతులు, [illegible] మొదలగువారు [illegible] శాస్త్రములు మున్నగువాటిని గురించి అడిగిన ప్రశ్నలకు శాస్త్రిగారు జవాబులు చెప్పిరి. తుదకు అధ్యక్షులగు జస్టిస్ సర్ వేపా రామేశంపంతులుగారును వేమవరపు రామదాసుపంతులుగారును శ్రీ శాస్త్రిగారి మంత్రశాస్త్ర [illegible] గూర్చి కొనియాడుచు మాటలాడిరి. శాస్త్రిగారికి [illegible] సమర్పించబడిన [illegible] వందనముల [illegible] జస్టిస్ [illegible] పంతులుగారు [illegible] శ్రీ శాస్త్రిగారిని శ్రీభగవంతుడు చిరాయువుగా నొసంగుగాక!

అన్ని మంత్రములలో శ్రీమదాంజనేయమంత్రము అందరిచేతను ముఖ్యముగా జరిపింపబడదగినది. దీనికి ఆవరణము, కాలనియమము మున్నగునవి లేవుగాని హనుమదుపాసియగు గురువువలన మంత్రోపదేశము పొంది భక్తిశ్రద్ధలతో జపముచేసినచో నైహికాముష్మిక ఫలంబులన్నియును సిద్ధించును. రోగములు, నవగ్రహముల బాధలు, శత్రువులవలన ఉపద్రవము, భూత ప్రేత పిశాచాదులవలన బాధలు మున్నగునవన్నియు తొలగునని శాస్త్రిగారు నుడివిరి.

(ఆంధ్రపత్రిక)

కాంగ్రెసు సమ్మతి చూపవలసిన విధము

శరత్ చంద్రబోసుగారిని, ఇతర నాయకులను విడుదల చేయక ప్రభుత్వమువారు నిర్బంధమునందుంచినందులకు అసమ్మతి తెలుపుటకై కాంగ్రెసు [illegible] అసెంబ్లీ [illegible] ఢిల్లీ [illegible] కాంగ్రెసు కమిటీ తీర్మానించినది; [illegible] కమిటీ [illegible]

అసెంబ్లీలోకి గాంధీటోపీవాలాల ప్రవేశము

క్రొత్తఢిల్లీ జనవరి ౨౦

అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ కార్యనిర్వాహక సభ్యుల సమావేశము [illegible] కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు [illegible] సభ్యులందరును [illegible] క్రొత్త అసెంబ్లీ ప్రారంభదినమున జరుగవలసిన పనియంతయు విమర్శింపబడెను.

నిన్న పార్లమెంటరీబోర్డు తీర్మానానుసరించి సభ్యులందరును తెల్లని ఖద్దరు టోపీలు ధరించి అసెంబ్లీకి వెళ్ళుదురు. సాధారణముగా ఖద్దరు తలపాగాలను ధరించువారుకూడ అసెంబ్లీహాలుకు టోపీలు ధరించి ప్రవేశింతురు. రాజభక్తి ప్రమాణముల యనంతరము అడ్జర్నుమెంటు తీర్మాన ప్రతిపాదన తెచ్చుటకు యత్నింతురు. గాంధీగారి కార్యక్రమముమీద ప్రభుత్వమువారు [illegible] పద్ధతులకును, శరచ్చంద్రబోసుగారిని జైలునుండి వదిలించుటకును, హిందూదేశము యింగ్లండుతో చేసుకొన్న వ్యాపారబంధనలకును సంబంధించినవి.

కాంగ్రెసు అసెంబ్లీపార్టీ ఈక్రింది [illegible] తీర్మానము ప్రవేశపెట్టుటకై నోటీసులివ్వవలయునని నిశ్చయించినది: [illegible] ఒకసంవత్సరము శిక్షననుభవించిన యితర కాంగ్రెసువారిమీద ఆక్షేపణలు [illegible] ఆక్షేపణలుంచుట సరిగాదు. [illegible] రాజకీయ ఖైదీలను విడుదల చేయుట; దేశమునందు నిరుద్యోగులకు సహాయము చేయుట.

అసెంబ్లీ అధ్యక్షుని ఎన్నికవిషయములో కాంగ్రెసు పార్టీవారు [illegible] గారిని అభ్యర్థిగా నిలువబెట్టుదురని ఊహలున్నవి.

చక్రవర్తి జూబిలీయెడ కాంగ్రెసుభావము

[illegible]

క్రొత్తఢిల్లీ, జనవరి ౧౮ —

కాంగ్రెసు వర్కింగు కమిటీవారు చక్రవర్తి జూబిలీ సమయమున ప్రజలెట్లు ప్రవర్తించవలెనో, యీక్రింది విధముగ నిర్దేశించెదరు.—

"చక్రవర్తిగారి [illegible] పర్యంతము రాజ్యమేలినందున సంతసము దెలుపుటకు జూబిలీమహోత్సవము ఇండియాలో గూడ జరుపబడునని ప్రభుత్వమువారు ప్రకటించిరి. ఆనాడు ప్రజల వైఖరి యెట్లుండవలెనో నిర్ణయించుటవసరము.

చక్రవర్తిగారి ఆయురారోగ్యముల కొఱకు ప్రార్థించుటలో కాంగ్రెసు [illegible] వెనుకబడదు. కాని చక్రవర్తిగారి పాలనలోని ఈ సంవత్సరములో భారతదేశముయొక్క రాజకీయ స్థితి [illegible] కార్యములు జరుపబడినవనుటమాత్రము మరచిపోవుటకవీలులేదు. ఇప్పుడు [illegible] జాయింటు సెలెక్టు కమిటీ సంస్కరణముల ప్రకారం భారతదేశమునకు రాజ్యాంగము తయారుచేసిన యెడల దేశములో మిగిలియున్న కొంచెము ధనముకూడ పోవును. భారతదేశముయొక్క పరాధీనతయు [illegible].

ఈవిషయములను మరచుటకు వీలులేదు. కావున ప్రభుత్వమువారొనరించు జూబిలీయుత్సవములలో పాల్గొనవలసినదని ప్రజలనేమియు బలవంతపెట్టబడదు. కాని అట్టి శుభసమయమున ఆంగ్లేయుల మనస్సులకు ప్రతికూలప్రదర్శనములవలన నొప్పి కలుగజేయుటకును ఆక్షేపము లేదు. కాని కాంగ్రెసుసభ్యులను కాంగ్రెసుకమిటీలను ప్రజలయొక్క [illegible] ప్రదర్శనము చేయుటకును, జూబిలీయుత్సవములలో పాల్గొనకూడదని తెలుపుచున్నాము.

ప్రభుత్వమువారు [illegible] చేసికొని ప్రభుత్వమువారొనరించు జూబిలీమహోత్సవములలో ప్రత్యక్షముగాగాని పరోక్షముగాగాని పాల్గొనవలెనని నిర్బంధపెట్టకుందురుగాక!

[illegible]

రాజాలనందుకు గాంధిగారి [illegible]

ఢిల్లీ జనవరి ౧౮ —

[illegible] వైస్రాయి [illegible] గాంధిగారికి ఆహ్వానము పంపెను. [illegible] రాజాలనందుకు చింతిల్లుచు వైస్రాయి [illegible] తిరస్కరింపవలెనని గాంధీగారు ప్రత్యుత్తరమంపిరి.

అవిందుకు పిలువబడిన అసెంబ్లీ కాంగ్రెసుసభ్యులెవ్వరును పోలేదు. కాంగ్రెసుపక్షమువారు విందులలో పాల్గొను విషయమును నిర్ణయించునంతవరకు ఇట్టి విందులలో అసెంబ్లీ కాంగ్రెసుసభ్యులు పాల్గొనకుండుటకే నిశ్చయించిరి.

సం. రా. సోషలిస్టుల సమావేశము

లక్నో, జనవరి ౧౮ —

సంయుక్తరాష్ట్ర సోషలిస్టుపార్టీవారలో సమావేశము నపుడు కిసన్ యూనియన్ [illegible] నిశ్చయించిరి. [illegible] నిర్ణయించుటకు ఫిబ్రవరి [illegible] సం. రా. సోషలిస్టులు అలహాబాదులో సమావేశమగుదురు.

మీ వృత్తిని ముందే నిర్ణయించుకొనుడు

విద్యార్థులకు బాబు రాజేంద్రప్రసాదుగారి సలహా

ఢిల్లీ, జనవరి ౧౮ —

ఢిల్లీలో సెయింటుస్టీఫెన్సు కాలేజీ విద్యార్థులకు హితోపదేశము చేయుచు కాంగ్రెసు అధ్యక్షులగు బాబూ రాజేంద్రప్రసాదుగారు యిట్లు ఉపన్యసించిరి:

"మీరు విద్యపూర్తిచేసినతర్వాత ఏమి చేయవలెనో ఆలోచన [illegible] ముందుగానే, మీరు ఏవృత్తి నవలంబింపవలెనో ముందుగానే నిర్ణయించుకొనవలెను. మీరు మీ జీవితములోనే అనేక [illegible] సమస్యలను పరిష్కరించవలసియుండును. [illegible] దేశమాతకు [illegible] నిగ్రహమును మీరలవాటు చేసికొనవలెను.

దేశసేవ చేయుటకును, మీరు నేర్చిన జ్ఞానసంపదయును పేద గ్రామప్రజలకు వెదజల్లవలయును. అట్టి పరోపకారమును ఇప్పుడే మీరు నేర్చుకొనవలెను."

మద్రాసురాష్ట్ర శాసన సభ

కాంగ్రెసుఅభ్యర్థి విజయముగాంచుట

మదరాసు, జనవరి ౧౮. —

నిన్నటిరోజు జరిగిన మదరాసు శాసనసభ చెన్నపట్టణ మహమ్మదీయేతర నియోజకవర్గముయొక్క ఉపఎన్నిక ఫలితమును నేడు కార్పొరేషను కమిషనరుగారు రిప్పను భవనమున ప్రకటించిరి. కమిషనరుగారు ఓట్లు లెక్కించి డా॥ బి. యస్. మల్లయ్యగారు కాంగ్రెసు సభ అభ్యర్థి శాసనసభ్యుడుగా ఎన్నుకొనబడినట్లు ప్రకటించిరి.

	ఓట్లసంఖ్య
డా॥ బి. యస్. మల్లయ్యగారు	4065
శ్రీ జె. మునుస్వామి పిళ్లెగారు	1046
రద్దయినవి	121
మొత్తము	5280

మదరాసు శాసనసభకెన్నుకొనబడిన డా. బి. యస్. మల్లయ్యగారు [illegible] రాజభక్తి [illegible] సభ్యులగును. [illegible]

నవ్యారుష్యాలో సనాతనం వచ్చేస్తుంది

— —

అయ్యో! చూచారా మాపూరుమాడు Syllables పోతూవుకున్నది. ౧. నేలతి కొండ. కె. పల్లి. ఇత్తిపల్లెయిందిప్పు డుకొండలు నేలమట్టం కాకున్న, కొన్ని యిండ్లు పాడుబడిను ట్లు నేలమట్టమయ్యాయి. మాపూర్ణి రామదాసుగారి జన్మ స్థానమటూరా. కొనియిప్పుడుమాత్రం బహుశః కామదాసుల జన్మభూమి అయిందనుకుంటాను. వెనుకటి వేదాలు, వెనుకటి అధ్యయనాలు. వెనుకటి కట్టులు, వెనుకటి యాగాలు, వెనుకటి పవలు. గుత్తవాసన పోదన్నట్టు మా గ్రామంలో బ్రాహ్మణులు వున్నారు మాకు చాలా తంటా. మరి చెప్పకపోతే మీతో తంటా యేమో! యే పైవాసరేయని వ్రాయటాన్కి వెంద లెక్కేనపుడు ఉన్నదున్నట్టు చెప్పకపోతే తప్పును మీరువివకపోతే తప్పను చూ కాను ఇంకో మాట చెప్పవలెను. మాపూర్లో బ్రాహ్మణులే గాక తదితర జాతివారలు వున్నారనుకోండి. అయితే అగ్రజాతి వారుమాత్రం అధికంగవున్నారు తెండి. అయితే వారు మా. తం

వారి ఆచారాలేంటో వారిమతమేంటో వారివ్యాపారాలేంటో గాని వారిబుద్ధులన్ని వారికే తెలువనాకోకాలనుండీ మా పెద్దలు కుప్పి రేఖను వున్నారంటే చాలా ఇండ్లు తాకిందు తాకట్టు పెట్టు కొని ఎడ్లీకి వడ్డీ నాగును నాబుకట్టి బేరం డే కొనుక్కుంటూ డా మాపురములో లేకపోలేదు. మాపూళ్లో ఇలాంటిజాతులవారే యింకొచ్చినాడు. దానికేం గాని వీరికి తెలిసిన వద్దములు వర్ణధర్మాలు వున్నాయి. వాట్ని చెప్పాచెప్పే నవ్యతారేమా సరేన ద్యండి. ఇవాల్టు వర్ణాలుయేమిటంటే. ఆరీజా, డైమజా, కలావర్ ఇస్పేట్. దీన్నే చతుష్కళ పారాయణమంటారు మా వారు అనగా మాపెట్టువారు. దీనికి అర్థమేమిటంటే, ఆరీజంటే బ్రాహ్మణులు డైమన్ అంటే క్షత్రియులంట కలావర్ అంటే వైశ్యులు. ఇస్పేటంటే శూద్రులంట, వెనకటి మహాభారతము శాంతి పర్వములో బ్రాహ్మలు తెల్లగా వుంటారని వ్రాసి వా [uptdatefashion] అనుసరించి ఆరీజు అనగాయెఱ్ఱగా వ్యారేమా లెండి వానికేం ఆక్షేపణ లేదు. నూటికి కోటిక పూ సున్నట్టు ఇంకొకటి చెప్పాలి. అదియేమిటిఅనుకున్నారు. మా పూరివారిమతియేమిటంటే సప్తాత్మకి అంటారు: దాన్నే మ నపింగన్న అద్దంకి పోయిరమ్మన్నారు. ఇంకా పేరు చెప్పకుం డా తెల్సుకొటారనుకొంటాను అయినామిమ్మల్నయెరుగుకు విశ కించాలి. దానపేరు సనాతనమతము. ఇంకొమాట మొన్న మార్గశిర బగరం వారు మాపూర్కి ఒక శాస్త్రుల వారు వచ్చారు. వారిపేరు బ్ర. వే. వుల్య సోమామహేశ్వర శాస్త్రులవారు వీరేగాను వీరిని ఈ మధ్య వచ్చినవారివిఖ్యాతుల్లిపెరు. వీరందరుస్తంభాద్రిసనాతనధర్మో ద్ధారక సమాజము వారు శివచతుర్దశినాడు సుమారు నాలుగం టలకు స్పెషల్ మోటరుబండిలో మాపూర్లోదిగారు. దిగటం తోటే కొందరు యువకుల్ని అనుయాయులు చేశారు. కొందరు వారినూటికేసిల తమచేతిగండ్లతో మాయించారు. వచినవా రిలో యువకులనట్లు కొఫీ చేసుకొని యువరికి వారే త్రాగి యుండినమ్మ. యెట్లాగైతేనేమి అయిదుగంటలకు గోపాల స్వామిగుడిలో సమావేశమయ్యారు. మాపునాలుగుగంటలు అనర్గళధారగా లెక్చర్ కొట్టారు శాస్త్రులగారు యింతలో వసు ఒకసంపాదకప్రముఖులేచి మాకుసంశయాలున్నాయి ప్రశ్నలు అడగవచ్చునన్నారు. దానికి బల్ శే॥ కల్యాణోలను సత్యనారాయణగారులేచి యీ సభలో శాస్త్రిగారి ధారకు అడ్డ తగలొద్దు ఉపన్యాసం అయినతరువాత అడిగితే మీ ప్రశ్నలకు సమాధానం చెస్తారన్నారు. శాస్త్రిగారు వేదోక్తి సనాతనధర్మలు నిత్యనైమిత్తిక కామ్యకర్మలు వీనినిగురించి చర్చించిరి. నిత్యకర్మలనగా సంధ్యావందనాదులు సకాలమున చేయుట బ్రాహ్మణవిధియై యున్నది. దీనివలన యెట్టి యెరుగక చేసిన పాపములు నశించి సద్గతి కలుగుతుందన్నారు శాస్త్రిగారు ఇక గ్రహణస్నానము, మహోదయపర్వమునాడు సముద్రస్నానమాచరించుట యున్నగునవి నైమిత్తికకర్మలు షవి క్షేమే పరలోకసుఖం లంభిస్తుంద చేయకపోతే యేమి యము డునరకంలో పడవేస్తాడన్నారు. ఇక కామ్యకర్మలు అనగా సంతానము యిదలగు విహారరోగాలనివారణకై జపాలు, పుత్రకామేష్టియున్నగు కర్మలు ఫలము నాశించి చేయుట, లేక రంభాసంభోగమునాశించి యజ్ఞయాగాలు చేయుట. ఈ కామ్యకర్మలనాచరించుటవలన పరలోకమున రంభ (Shake-hand) షేక్హ్యాండ్ యిస్తుందట ఏమిటి హాతి గొప్పగా చెప్ప దట. ఎట్లాగైతేనేమి సభముగిసింది, రెండోరోజు మధ్యాహ్నం నాల్గుగంటలనుండి ఉపన్యాసము మొదలుపెట్టిరి. ఇది యేమిటంటే అస్పృశ్యతానివారణ, జన్మతః బ్రాహ్మణం, ఆంతర్యాల్యావాహం. ఆకుయొక్క విశేషం వీనినిగురించి శ్రుతిస్మృతి పురాణ ప్రమాణములతో బహువిస్తరంగా ఉపన్యాసం చెప్పారు శాస్త్రిగారు. వారు అస్పృశ్యతా నివా

రణమైనట్లాడును ప్లేగ్ అంటువ్యాధికలిగిన వారికి దగ్గరకుపోతే (Germs) సూక్ష్మజీవులెట్లా (attack) అవుతాయో అట్లా నతోపంచములు పతితులయినను వారిని తాకిన దోషం వచ్చునన్నాడి న. వారిని తాకినా, వారిపాపములన్ని ఒకరి పెట్టునగళీ సమయమున మీ దమాకే వస్తవట! కాబట్టి వారిని తాకరాదంట ఇక రజస్వలానంతర వివాహాన్ని గురించి శాస్త్రిగా రొక చిన్నకథవుపమానంగా చెప్పారు రజస్వలావివాహం చేసి చాలా పాపం వస్తుందట యెట్లాంటే ఒకమనుష్యుడు ప్రేమ మామిడిమొంటు తెచ్చి తనపాలంలో వేసి కొంతసేపటి పెరకు తొలగి పురకపోయి రాసిన పెరిగిపూతపూదికొంత కాలానికి యీ మామి డు చెట్టుకింద నేడు నడువు పండుకొంటారు తెంపుకు పోతాడట. తర్వాత ఆ చెట్టుకు కాసిన మామిడిపండును కోసి దాన్ని జర్మనులో ఫస్టుక్లాసు (Fist class) వస్తుకొని దానిని మర్దవాపోయి పెట్టికొంటాడట. యీ చావుతో తనచెట్టుకు కాసినదివ్యమైన మామిడిపండును కోసి తినలేక తింటాను. కాని బెంగుళూరు మామిడిపండును యీ దశ పెట్టినా వ్యాగాని యింతరుచి యింత యానందం యివ్వదట ప్రథమునికి యెనిమిది లేక తొమ్మిదవయేట పుష్పవతికాకముందే యుట యెట్లావసరమో యటులనే "అష్టవర్షాభవేత్కన్యా" యనగా కన్యాసారంగా స్త్రీకి ఎనిమిదవసంవత్సరము వివాహము చేసి నయెడల మామిడిచెట్టు పెంచినవానికి దానినుండి ఫలము లభించినట్లు వృద్ధిపొందినట్లు దంపతులుకూడ, మామిడిపండుగా పిల్లను మామిడిపిల్లగా పిల్లవాణ్ని చూచి పిల్లలు పుట్టి నప్పలువవృక్షమంటూ ఇంట్లోకి వృధిపొందుతుంటారట. మూఢాచారపరస్పరానురాగాలు హెచ్చుతాయట. ఇంతగొప్పదనం కాకుండా టంతోటే క్షేత్రంవిషయాలంగా వైద్యశాస్త్ర అనుభవం కూడా అవుతుందట అవగారజస్వలా కాగానే గర్భాదానం చేస్తే పండు లాంటిది ముదరబడుతుందట. ఇక రజస్వలానంతరవివాహాలు చేస్తే దంపతులలో మనోరాగం ప్రేమ కమము వారి వృద్ధిపొందకుండుటచే మృగ కరాకార్యాలు సాగుతున్నవని మాగాణిలో చల్లితే పండినట్లే ఫలించునుండదట. కాబట్టి బాల్యవివాహాలే యుక్త మేమంచిదన్నారు శాస్త్రిగారు ఇంతే గాక విధవా వివాహములు మనకు పతనానికి గారణమన్నారు. ఇక దేవాలయములలోనికి హరిజనులు రావచ్చునా? రాకూడదా? యను విషయముపై శాస్త్రిగారు యుక్తిగా సమర్థించినదేమిటంటే నాల్గుజాతులవారిలో స్త్రీ బహిష్టయైనప్పుడు గాని జాతాశౌచ మృతాశౌచములు వచ్చినప్పుడుగాని వారిని అస్పృశ్యులుగా భావించి దేవాలయములలోకి రానివ్వక యెట్లుదూరముగా వుంచుతామో యటులే పంచమలకస్పృశ్యత జన్మతః వచ్చిందట వీరు తెచ్చిపెట్టినది కాదట. కాబట్టి వారికిదేవాలయములలోకి రానిచ్చినచో మంత్ర సత్తా మంత్రసత్తాపోయి దేవునివిగ్రహమునకు జీవకళపోయి రాళ్ళవలె హీనమవుతాయట యీ కారణంగా వుల్యశాస్త్రులవారు ఆ రోజులు మహోద్రేకపూరితులై వుపన్యసించారు. దీనిని పూర్వాచారపరాయణులు గుచ్చకపుకుండ అంగీకరించుట సప్రాణుకు తలలూపసాగిరి. కానిసంఘసంస్కర్తలెవరైనా సన్యాసమంతా వక చెవునవిని రెండో చెవున విడిచిపెట్టి. ఇంతేయనుకున్నారా వారు. శాస్త్రిగారి లెక్చరోని యుం స్వేచ్ఛ విషయము.. దిక్పథసమితి ఆ శ్వేతసమితి మూటో టమరిచిపోయ్యాం. యదేపేరిపమితి గానా. కృష్ణసమితంపే దుష్టము శ్వేతసమితంటే కిగిరత్నం పెరసమితి ... ... సాజరిగా ... మాటరక్కా చ్చారు, వీరువీరుగా ... యిం చండానునాటుచేయుటాన్కి యన సనాతనానాస్త్రం తో సనాతనుల చెయటాన్కి.

ఉ. వుగుపోస్తన సు.

రెండవ పేజీ తరువాయి

కొం—మహాప్రభో. క్షమించుడు. సర్కారుఖజానాకు లోటురానియెడలగాని మరియొక మంచిమార్గముచేత భర్తీ చేసుకొనుటకు వీలుండిన గాని మీసోదరవర్తకులను బాధింపనక్కర లేదు. విధిలేసిపక్షమున నట్లుచేసి మాభారంలో నొక్కింత తగ్గింపుమని ప్రార్థించితిని. ఈశాయిరీవలన రైతులకుగల్గుచున్నలాభము వకవంతు. ఇది తమరు చక్కగా విచారించి తీసివేయునియెడల మేమునలిగి పోడియుగుచున్నాము.

జబ—బ్రిటిష్ప్రభుత్వమువారుకూడ సముద్రపు రేవునందు శాయిరీ వసూలుచేయుచున్నారు గదా? బ్రిటిష్ప్రజలకు లేనిభారము మీకెక్కడినుండివచ్చినది.

కొం—ఆమాటనిజమే. గాని బ్రిటిషురాజ్యమునకు సముద్రమే సరిహద్దుగానుండుటచే యోడ రేవునందుమాత్రము శాయిరీకచెహరీయొకటి యుంచినచాలును. అందువలన వారికి వసూలైనదంతయు మిగులుచున్నది. మీదేశము దేశమధ్యమందుండుటచేత చుట్టును ప్రతిపల్లెకు ప్రతిగూడెమునకు ప్రతిపట్టణమునకును శాయిరీజవానులు నాకేదార్లు చౌకీదార్లు దారోగాలు, అమీనులు, మోతెమీనులు, మదదుగార్లు, నాజంలు వేలకొలది యుద్యోగస్థులు కావలసివచ్చినది. వీరందరికి జీతములు బత్తెములు ట్రావెలింగుఫీసులు వగైరాలుయివ్వవలెను. మావద్ద అనుకోల్లు మామూళ్లు లంచాలు దీసుకొని శాయిరీ వసూలు చేయుటలో మాకు సెగులవలసినదానికంటె రెట్టింపుతోగులుచున్నది. మీకు రావలసినదానిలో సగము వస్తున్నది. ఈకారణమువలన శాయిరీలో మీకుచేరుచున్నది మాపాయలు నాలుగణాలుమాత్రమే. మాకు తగులుచున్నది రూపాయభర్తీ. మీకు విశేషనష్టము. సర్కారుఖజానాకు స్వల్పలాభము. ఈలోటును మరియొకవిధముగా నెట్లో పూర్తిచేసుకొనును శాయిరీతగ్గించుటకు మిమ్ముల్ని ప్రార్థిస్తున్నాము.

జబర్—మంచిది ఆలోచనచేయాంశముతో బెట్టి పెద్దవారితో సంప్రదింతును.

కొం—మొట్టమొదట అన్నిటికినీ నాకే పెత్తనమని చెప్పిరిగదా!

జబర్—బెత్తేనును చూచి మాట్లాడును, ఖబర్దార్. ఖామోష్.

కొం—సర్కారు సాహెబుకుసలాం, సెలవుదీసుకొనుచున్నాను

— —

వితంతు విలాపము

[illegible] వేంకట అప్పారావు

[illegible]

[illegible]

[illegible]

గోలకొండ కవుల సంచిక

పుటలు ४५०

పటములు ३०. కవులు ३०८

వెల — [illegible]

గోలకొండపత్రికా చందాదారులకు ౧ రూపాయి

ఇతరులకు — ౨ రూపాయిలు

ప్రకాశకులు. — గోలకొండ పత్రికాలయము

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జీడికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాధ	0-1-0
చారుమీనారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హిందీకల్దారు జంత్రి	0-2-0
కార్డు రుబాయీయ్యాతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు "	2-0-0

వలయువారు,—

గోలకొండపత్రికాలయము త్రూపుబజారు హైద్రాబాదు (దక్కన్).

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

19

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. [illegible]